విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

సోమవారం 18 నవంబరు 2024 8 పేజీలు

నడపలేరు...మూయలేరు...

- ఆదాయం లేక అవస్థలు
- త్రిశంకు స్వర్గంలో మీ సేవ
- సచివాలయ వ్యవస్థ రాకతో మీసేవ అస్తవ్యస్తం

విశాలాంధ్ర- గుంటూరు : విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, విద్యుత్ బిల్లులు కట్టాలన్న మీసేవ కేంద్రాలు.. అవసరం ఎంతో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు పౌర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్, టిసిఎస్ భాగస్వామ్యంలో మీసేవ కేంద్రాలను చంద్రబాబు హయాంలో ఏర్పాటు చేశారు. దశలవారీగా మీసేవ కేంద్రాలలో టెక్నాలజీ ఆధారిత పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మీసేవా కేంద్రాలను నిర్వీర్యం చేసింది. అప్పటినుంచి ప్రభుత్వ ఆదరణ లేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అంతంత మాత్రంగా ఉన్న సర్వీసులతో ఆదాయం లేక ఆపరేటర్లు అవస్థలు పడుతున్నారు. అటు నడపలేక ఇటు మూసి వేయలేక అయోమయంలో మిగతా 2 లో ...

హామీలు అమలు చేయాలి

సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల అంశంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ కోరారు. నగరంలోని 8వ డివిజన్ పార్క్ సెంటర్ వద్ద సీపీఐ 8వ డివిజన్ శాఖా ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాల అర్జీలు రాశారు. ఈ సందర్భంగా జంగాల అజయ్ కుమార్ పాల్గొని ఇళ్లు లేని పేదలకు అర్జీలను రాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ తక్షణమే అమలు చేయాలని, నగరాల్లో, పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు ఇస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ధరలు పెరిగిన రీత్యా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు జంగాల చైతన్య, 8వ డివిజన్ సీపీఐ శాఖా కార్యదర్శి కట్టా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిరుపేదల అందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ అన్నారు. ఆదివారం విజయవాడ 45వ డివిజన్ న్యూ భగత్ సింగ్ నగర్ లో రాష్ట్ర సమితి పిలుపు మేరకు పేదలకు ఇళ్ల స్థలాల అర్జీలు రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి ,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఒక సెంటు స్థలము కూడా ఇవ్వకుండా మోసం చేశారని తెలిపారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు లేకుండా మోసం చేశారని మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లోని పేదలకు రెండు సెంట్లు గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం మిగతా 2 లో ...

ఆక్రమణలకు తొలగించేనా..? 4

19న విజయవాడలో విశ్రాంత ఉద్యోగుల మహాధర్నా... 5

ఘనంగా ముగిసిన వీవీఐటీ బాలోత్సవ్-2024.. 6

పుట్ పాత్ వెండర్లకు న్యాయం : ఎంపీ పెమ్మసాని.. 8

నేడు సచివాలయాల్లో అర్జీలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో రెండు సెంట్లు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదిన గుంటూరు నగరంలోని అన్ని సచివాలయాల్లో అర్జీలు అందజేసే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. సీపీఐ ఆధ్వర్యంలో 26వ డివిజన్ చంద్ర రాజేశ్వరరావు నగర్‌లో దరఖాస్తులు పూర్తి చేసే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు స్థలంలో నిర్మాణానికి రూ.5 లక్షలు అర్హులైన పేదలకు ఇవ్వాలని గుంటూరు నగరంలో కరపత్రాలు పంపిణీ చేయడం దరఖాస్తులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. పూర్తిచేసిన దరఖాస్తులు మీ ప్రాంతంలోని మిగతా 2 లో ...

మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్

ఎస్టీయూ హర్షం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ ఉపాధ్యాయులు ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కమిషనర్ పరిధిలో ఉన్నప్పుడు మున్సిపల్ ఉపాధ్యాయులకు కమిషనర్ అకౌంట్ లో జమ చేస్తూ ఉండేవారు విద్యాశాఖ పరిధిలోకి వచ్చిన తర్వాత పి యఫ్ అకౌంట్ ఓపెన్ చేయకపోవడం వల్ల ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ లేకపోవడం ఉపాధ్యాయు లకు ఇబ్బందికరంగా మారిందని గుర్తు చేశారు. ఈ ఉత్తర్వుల వల్ల మున్సిపల్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ప్రావిడెంట్ ఫండ్ అకౌంట్ ఓపెన్ చేసి ప్రతి నెల జీతం నుంచి ప్రావిడెంట్ ఫండ్‌ని మినహాయించడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి చొరవ చూపటంపై మిగతా 2 లో ...

విజయవాడ నగరంలో

స్మార్ట్ రోడ్లు

డ్రోన్ల ద్వారా 17 కిలోమీటర్ల రోడ్ సర్వే

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నగరంలో స్మార్ట్ రోడ్లు నిర్మాణానికి నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం డ్రోన్ల ద్వారా సర్వే చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

పేదలకు ఇళ్ల స్థలం ఇవ్వాలి

కేటాయించి ఇల్లు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని,ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కనుక ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చాలని అన్నారు. పేదలకీ ఇంటి స్థలాలు వచ్చేలా సీపీఐ కృషి చేస్తుందని తెలిపారు. అంతవరకు సిపిఐ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ సహాయ కార్యదర్శులు యర్రసాని జోసెఫ్, అంజూరి సూరిబాబు, డివిజన్ నాయకులు సిహెచ్. అభిషేక్, అభి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ నగరంలో స్మార్ట్ రోడ్లు!

సర్కిల్స్‌లోనూ పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌లో స్మార్ట్ రోడ్లును 11 ప్రాంతాల్లో నిర్మించేందుకు 17 కిలోమీటర్ల రోడ్ సర్వేను డ్రోన్ ద్వారా నిర్వహించినట్లు తెలిపారు. ఈ రోడ్ సర్వేలో రోడ్లపై ఉన్న గుంతలు, డివైడర్, పేవర్ బ్లాగ్స్, ఫుటపాత్‌లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్‌లు పరిగణలో ఉంచుకొని రోడ్ సర్వే చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రోడ్ల ద్వారా కేవలం నాణ్యమైన రోడ్లనే కాకుండా పీపీపీ ద్వారా ఆదాయం పెంచే వనరులను కల్పించే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ రోడ్లను నిర్మించడమే కాకుండా ఒక సంవత్సరం పాటు వారి నిర్వహణ బాధ్యత కూడా ఏజెన్సీ వారే నిర్వహించాల న్నారు. సర్కిల్-1 పరిధిలో బీఆర్‌పీ రోడ్, కేటీ రోడ్, నెహ్రూ రోడ్, కుమ్మరిపాలెం సెంటర్, సితార సెంటర్‌లో 7.3 కిలోమీటర్లు, సర్కిల్-2 పరిధిలో బీఆర్‌టీఎస్ రోడ్, సాంబమూర్తి రోడ్, జీఎస్ రాజు రోడ్, కంట్రిక జంక్షన్ 6.2 కిలోమీటర్లు, సర్కిల్-3 పరిధిలో హెచ్‌టీ లైన్, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్లుల్లో 4.14 కిలోమీటర్లు స్మార్ట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

నేడు సచివాలయాల్లో అర్జీలు

సీపీఐ కార్యకర్తలతో కలిసి వార్డు సచివాలయాల్లో సోమవారం అందజేయాలని నగర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు ఎం.దేవా నాయక్, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అదేవిధంగా రామాంజనేయ కాలనీలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా అక్కడ ధూపాటి వెంకటరత్నం, డివిజన్ కార్యదర్శి చేపటి కృష్ణారావు, కృష్ణ, నాగేంద్రం, సైదారావు తదితరులు పాల్గొన్నారు. సీఆర్ నగర్‌లో మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డి 32 లక్షల మందికి పట్టణాలలో సెంటు ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తామని చెప్పిన సమయంలోనే సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లు పల్లెలలో మూడు సెంట్లు ఇచ్చి సౌకర్యవంతమైన ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వివిధ రకాల ఆందోళనలు నిర్వహించడం జరిగిందన్నారు. కానీ గత ప్రభుత్వం దీనిని పెడచెవిన పెట్టిందన్నారు. నూతనంగా ఎన్నికల వాగ్దానంలో భాగంగా చంద్రబాబు నాయుడు పట్టణాలలో రెండు సెంట్లు, పల్లెలలో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లతో పాటు ఇసుక, ఇటుక, కంకర రేట్లు పెరిగిన కారణంగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని గుంటూరు నగరంలోని అన్ని డివిజన్లలో దరఖాస్తులు పూర్తి చేసి ఈ నెల 18న అన్ని సచివాలయాల్లో సమర్పించనున్నట్లు వెల్లడించారు. దానిలో భాగంగా 26వ డివిజన్‌లో దరఖాస్తులు పూర్తి చేసే కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజలను ఆదుకోవాలని కోరారు.

నగరంలోని 48వ డివిజన్‌లో దరఖాస్తులు పూర్తి చేసే కార్యక్రమంలో డివిజన్ సీపీఐ కార్యదర్శి విరిగినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్

ఎస్టియు హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సబ్జెక్టు వారీగా స్కూల్ అసిస్టెంట్స్‌గా పదోన్నతులు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతులలో పాటించాల్సిన నిబంధనలు 70 శాతం ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లకు పదోన్నతులు ద్వారా 30శాతం డీఎస్సీ ద్వారా నియామకం చేయాలని ఆ నిబంధనలను ఉమ్మడి జిల్లా విద్యాశాఖ అధికారులు పాటించడం లేదని తెలిపారు. ఇందువల్ల పదోన్నతులు పొందాల్సిన ఉపాధ్యాయులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఏర్పడిన ఖాళీలను కూడా పదోన్నతుల జాబితాలో చూపించాలని ఎస్టియు పక్షాన కోరుకున్నట్లు తెలిపారు. ఎస్టియు పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి వడ్లన జయప్రకాశ్ కే ఏడుకొండలు సోమల నాయక్ అట్లూరి శ్రీనివాసరావు పి సాగర్ బాబు, ఎం చిన వెంకటస్వామి, ఇనకొల్లు అంకమ్మరావు పాల్గొన్నారు.

ఆత్మీయతను పంచేందుకే వన భోజనాలు

విశాలాంధ్ర-విజయవాడ: వన భోజనం చేయడం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు ప్రజల్లో ఆత్మీయతానురాగాలు పెంపొందించేందుకు దోహదం చేస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు ఆదివారం నున్న దగ్గర తోటలో సీపీఐ ఆధ్వర్యంలో పార్టీ విజయవాడ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీ భాస్కర రావు వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ సతీ సమేతంగా హాజరై ఆనందంగా గడిపారు. మహిళలు పిల్లల ఆటపాటలను తిలకించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆనందాన్ని మనసులో నింపుకొంటూ చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ఆటపాటలతో, నృత్య గీతాలతో ఆనందంగా గడుపుతారన్నారు. సంతోషకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసిన భాస్కరరావును అభినందించారు. ఒకరినొకరు పరిచయాలు, పలకరింపులతో సందడి నెలకొంది. ఈలలు, నృత్యాలతో తోట ప్రాంగణాన్ని హుషారెత్తించారు. నిత్యం ఉరుకులు పరుగులతో యాంత్రిక జీవనంతో ఉన్నవారు తరతమ బేధాలు, హోదాలు మరచి అందరూ ఉల్లాసంగా గడిపారు. వనభోజనాలను పురస్కరించుకుని హాజరైన వారికి ఉత్సాహాన్ని నింపేందుకు చిన్న చిన్న పోటీలు నిర్వహించారు. విజేతలకు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వర రావు బహుమతి ప్రధానం చేశారు. ఆటపాటలలో గెలిచిన చిన్నారులకు చియశ్విన్ యశ్వికాలు బహుమతి ప్రధానం చేశారు. మహిళలందరూ ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ వారు పురుషులకు బ్యాగులు, మహిళలకు చీరలు బహుమతులుగా ఇచ్చారు. ప్రజా నాట్యమండలి మల్లీ పట్నాయక్, లక్ష్మీ, కేవీ భాస్కరరావు ల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

అనుకూల అవసరానికి 'నిజం'లో మార్పు

విశాలాంధ్ర-విజయవాడ: ఏ సందర్భంలోనైనా తనకు అనుకూలమైన, అవసరమైన దాన్ని బట్టి 'నిజం' మారుతుందని చినుకు సాహిత్య మాస పత్రిక సంపాదకులు నండూరు రాజగోపాల్ అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాలను పురస్కరించుకుని విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక పరిచయం కార్యక్రమంలో ఆయన వక్తగా పాల్గొన్నారు. కేఎన్‌వై పతంజలి రాసిన 'గోపాత్రుడు' నవల పరిచయ కార్యక్రమం సివిల్ కోర్టు ఎదురుగా ఉన్న సొసైటీ భవనంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ పతంజలి 30ఏళ్ల క్రితం రాసిన ఈ నవల భూమి బల్లపరుపుగా ఉందా? గుండ్రంగా ఉందనే అంశంతో సాగుతుందన్నారు. భారతదేశంలో 2014 నుంచి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. 2024 అమెరికా ఎన్నికలు కూడా ఇదే విషయాన్ని తెలియజేస్తున్నాయన్నారు. ఏది ఉన్నా లేకుండా మనకు మేలు చేసేదే నిజం అవుతుందన్నారు. గోపాత్రుడు నవలలో జడ్జిని ముద్దాయిగా మార్చి వాదనలు జరిగే అంశాన్ని రచయిత చక్కగా వివరించారని, నేటి పరిస్థితులకు అది అద్దం పడుతుందని వివరించారు. ఈ సభకు శ్రీశ్రీ ప్రింటర్స్ అధినేత విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యదర్శి అధ్యక్షుడు కె.లక్ష్మయ్య స్వాగతం పలికగా, కార్యవర్గ సభ్యులు గోళ్ల నారాయణరావు వందన సమర్పణ చేశారు.

దీక్షశక్తిని చాటిన స్వామియే శరణమయ్యప్ప నృత్య రూపకం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : శ్రీ కనకదుర్గ నృత్య మందిర్ ఆధ్వర్యంలో నాట్య కళాతపస్వి యల్లాజోశ్యుల రామకృష్ణ నృత్యోత్సవాలు ఘంటసాల సంగీత నృత్య కళాశాలలోని కళావేదికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ముగిసాయి. మూడవరోజు ఆదివారం సాయంత్రం ప్రదర్శితమైన స్వామియే శరణమయ్యప్ప నృత్య రూపకం అయ్యప్ప దీక్ష తీసుకున్న శరణాగతులకు కలిగే శక్తిని, భక్తులను రక్షించడంలో అయ్యప్ప మహిమను చాటింది. ఎంతటి తపశ్శాలులయినా ప్రకృతికి విరుద్ధమైన కోరికలు కోరుకుని ఆ తపశ్శక్తితో రాక్షస మనస్తత్వంతో విర్రవీగుతూ అందరూ తన అధీనంలోనే ఉండాలనే మహిషిని సంహరించటం ప్రధానాంశంగా రూపకం ప్రదర్శితమవుతుంది.

మానవ స్పర్శకు సజీవ రూపమే సాహిత్యం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : మానవస్పర్శకు సజీవ రూపాన్నివ్వడమే అసలైన సాహిత్యమని వక్తలు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం ఠాగూర్ గ్రంథాలయంలో మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ ఆధ్వర్యంలో కొమ్మువరపు విల్సన్ రావు సాహితీవేత్తలతో నిర్వహించిన ముఖాముఖిల సంకలనం అంతరంగ వీక్షణం గ్రంథావిష్కరణ సభ జరిగింది. ఈ సభకు సాహిత్య ప్రస్థానం వర్కింగ్ ఎడిటర్ సత్యాజీ అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మయ్య మాట్లాడుతూ ఒక వ్యక్తిని ఇంటర్వ్యూ చేయడం చాలా కష్టం. అంత కష్టాన్ని ఓర్చి ఈ పుస్తకం సమాజానికి అందించడానికి విల్సన్ రావు కి సాహిత్యంపై వున్న మక్కువే కారణమన్నారు. అధ్యక్షత వహించిన సత్యాజీ మాట్లాడుతూ- ఈ పుస్తకంలోని ఇంటర్వ్యూల ద్వారా గొప్ప గొప్ప సాహితీవేత్తల జీవన నేపథ్యం, వారి కష్ట నష్టాల దుఃఖాన్ని ఈ తరం వారు తెలుసుకోవచ్చు అన్నారు.

నడపలేరు...మూయలేరు...

ఉన్నారు. 2019లో గ్రామ సచివాలయాలు ఏర్పాటు అయ్యాక మీసేవ కేంద్రాల అవసరం తగ్గిపోయింది. మీసేవ కేంద్రాల నిర్వాహకులు హైకోర్టును ఆశ్రయించడం తో వాటిని కొనసాగించాలని ఆదేశించడంతో కొన్నిచోట్ల అవి కొనసాగుతున్నాయి.

సచివాలయ వ్యవస్థ రాకతో మీసేవ అస్తవ్యస్తం...

2014-19 వరకు 350 రకాల సేవల్ని మీసేవా కేంద్రాలలో అందించేవారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామ,వార్డు సచివాలయాల రాకతో అంతకుముందు ఏర్పాటు చేసిన మీసేవా కేంద్రాలు మరుగున పడిపోయాయి. రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ఎన్ కంబరెన్స్ సర్టిఫికెట్, ఆస్తులకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీలు, ఆస్తులు, వ్యవసాయ భూముల కొనుగోళ్లలో మ్యుటేషన్ పత్రాలను కూడా మీసేవ కేంద్రాలలో జారీ చేసేవారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడి ఆస్తులకు ఎక్కడైనా ఈసీలు పొందే వెసులుబాటు ఉండేది. సచివాలయాల రాకతో అవన్నీ మాయమయ్యాయి. మీ సేవలలో రద్దయిన సేవలను సచివాలయాలలో అందిస్తున్నారా అంటే అది కూడా లేదు. దీంతో ప్రజలు తిరిగి మీసేవ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు చేయాల్సిన ఉద్యోగాలు విధులపై జాబ్ చార్టును ఖరారు చేయకపోవడమే ఈ రకమైన సమస్యకు కారణం అవుతోంది.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం - ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల కేంద్రము వీరంకిలాకు రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా ప్రారంభించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్మకానికి ఎటువంటి నిబంధనలు లేవని రైతులకు పూర్తి స్వేచ్ఛ ఉందని, ధాన్యం కి ఎక్కువ ధర వస్తే బయట అమ్ముకోవచ్చని తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతులకు స్వేచ్ఛ ఇస్తోందని అన్నారు.రైతులు రవాణా సంచులు మూటా కూలీలు కు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని ఒక వేళ రైతు ముందు ఖర్చు పెడితే ఆ సొమ్ము రైతు ఎకౌంట్ లో జమ చేస్తారని , ధాన్యం తేమ శాతం 17కు మించ కూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం.సునీత, తెదేపా మండల అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాస రావు ఎ.ఓ.గణేష్ రెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు 'మీ కోసం'

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 10.30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18వ తేదీన జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డీకే. బాలాజీ ప్రజలను కోరారు.

బీఎల్ఓల బకాయిలు చెల్లించండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్రంలో మూడేళ్లుగా పోలింగ్ బూత్ ల బి.ఎల్.ఓ.లకు చెల్లించే వేతనం బకాయిలు ఆయా జిల్లాల కలెక్టర్లు చెల్లించలేదని ఈ విషయం పై సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ లోకాయుక్త కి ఫిర్యాదు చేయగా రాష్ట్ర ఉప లోకాయుక్త పి.రజనీ సి.సి.ఎల్.ఎ.జి.విజయలక్ష్మి ని వేతనాలు చెల్లించుటకు ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. జంపాన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓటరు జాబితాలను సవరణ చేయు నిమిత్తం ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లను నమోదు చేస్తు సెలవు, ఆదివారం లేకుండా విధులు నిర్వహించే క్రమంలో బి.ఎల్.ఓ.లకు ఎన్నికల కమిషన్ రూ.6 వేలు చెల్లించాల్సి ఉండగా రాష్ట్ర ఎన్నికల అధికారులు ఎన్నికలు సజావుగా సక్రమంగా జరుగుతానుకి బిఎల్ఓ లే కారణమని చెబుతున్నా వేతనాలు చెల్లించకపోవడం శోచనీ యమని, రాష్ట్రం మొత్తం మీద 6,389 బిఎల్ఓ లకు రూ.8.35 కోట్లు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని దీనికి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ తగిన చర్యలు తీసుకోవాలని జంపాన విజ్ఞప్తి చేశారు.

కొండాలమ్మ అమ్మవారికి వెండి గిన్నె కానుక

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: వేమవరంలోని శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా శ్రీ అమ్మవారిని 7 వేల మంది భక్తులు దర్శించుకొన్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు త్రాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు మరియు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే ఏలూరు కు చెందిన బలభద్ర సర్వేశ్వర గుప్తా జ్ఞాపకార్థం వారి కుమారుడు బలభద్ర పవన్ కుమార్ అమ్మవారికి సుమారు 0.998 గ్రాములు వెండి గిన్నె కానుక సమర్పించినారని ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండల రావు తెలిపారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుంచి 4వ తరగతి విద్యార్థులకు మూడు కాలచెట్లు, 5 నుంచి 7వ తరగతి విద్యార్థులకు ప్రకృతిపై, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటం చిత్రాలు వేసే అంశాలుగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ పాలకురాలుతుములూరి కృష్ణకుమారి తెలిపారు.

అలరించిన విద్యార్థుల కవితలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక గ్రంథాలయంలో 52వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం కవి సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా ఎన్. కృష్ణస్వామి కొన్ని కవితలు విద్యార్థులకు వినిపించారు. ఈ పోటీలలో మనస్సుకు హత్తుకునే విధంగా మా ఊరు పల్లెటూరు, సమైక్య భారతావని అని అంటూ న్యాయ నిర్ణేతలను అలరించారు. ఈ పోటీలలో విజేతలకు 20 వ తేదీ ముగింపు రోజున బహుమతి ప్రదానం చేస్తామని గ్రంథాలయ అధికారిణి టి. వాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. సామ్రాజ్యం, జి. లలిత దేవి కూడా విద్యార్థులతో పాటు పాల్గొన్నారు.

నేడు పామర్రు లో ఎస్సీ ఎస్టీ యాక్ట్‌పై అవగాహన

విశాలాంధ్ర-పమిడిముక్కల: నేడు పామర్రు ఆరేపల్లి కళ్యాణ మండపంలో ఎస్సీ ఎస్టీ (పిఓఎ) యాక్ట్ పై క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ విజయవాడ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిస్తారని దీనికి ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ఎంఆర్పిఎస్ అధికార ప్రతినిధి జి.రాకేష్ కార్యదర్శి పి.దినేష్ లు కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ సోమవారం సదరు కళ్యాణ మంటపం లో ఉదయం 10.30 గం. నుంచి సా.5 గం. లో వరకు విజయవాడ క్రైం ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్, డి.ప్రసాద్ అడిషనల్ ఎస్పీ వారి ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ యాక్ట్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సు జరుగుతుందని తెలిపారు.సదరు కార్యక్రమానికి ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యాధరపురం చెరువు సెంటర్‌లోని ఉప్పలపాటి సుబ్బరాజు భవన్‌లో గట్టు వెనుక ఉన్న పార్టీ శాఖల జనరల్ బాడీ సమావేశం కంచర్ల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో వేలాది మంది నిరు పేదలు అద్దె ఇళ్లల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిర్మించిన ఇళ్లను పంపిణీ చేయడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో పేదలకు ఇళ్ల నిర్మాణం కాగితాల్లోనే బడ్జెట్ కేటాయిస్తున్నారు తప్ప ఆచరణలో అమలు చేయడంలేదన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా స్థలాలు నగరానికి దూరంగా నివాసయోగ్యం కానీ ప్రాంతాల్లో కేటాయించడం జరిగిందన్నారు. అందులో చాలా మంది పేదలకు ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు చూపలేదన్నారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇస్తూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు చొప్పున ఇస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకుని ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు నగరంలో ఇళ్ల స్థలాల అర్జీలను పేదలకు రాయడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇస్తామని వాగ్దానం చేశారన్నారు. ఆ వాగ్దానాల్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు బుడ్డే రాజా, డివిజన్ కార్యదర్శులు తిరునగరి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వీఎంసీలో నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి వారం నిర్వహిస్తోన్న ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజల నుంచి స్వీకరిస్తున్నట్లు వీఎంసీ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నగరంలోని మూడు జోనల్ కార్యాలయాల్లో కూడా ప్రజలు తమ ఫిర్యాదులను ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందజేయవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

యువతకు ఆదర్శప్రాయుడు చింతమళ్ల రాముడు

విశాలాంధ్ర-విజయవాడ: యువకులను సమీకరించి ప్రజాసమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేసిన చింతమళ్ల రాముడు నేటి యుత తరానికి ఆదర్శప్రాయుడని మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప నివాళులర్పించారు. రాముడు 36వ వర్ధంతి సందర్భంగా స్థానిక 34వ డివిజన్ కేదారేశ్వరపేటలోని రాముడు స్మారక స్తూపం వద్ద ఆదివారం జరిగిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో స్థూపానికి పూలమాల వేసిన అనంతరం రాయప్ప మాట్లాడుతూ కేదారేశ్వరపేట పిసర ప్రాంతాలలో సీపీఐ అభ్యుదృద్ధి కోసం రాముడు ఎంతో కృషి చేశారని చెప్పారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. సీపీఐ నాయకులు కంటేపూడి సుధాకర్ నాయకత్వంలో సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల హక్కులకై పెద్ద ఎత్తున ఉద్యమించిన సందర్భాలను రాయప్ప గుర్తు చేశారు. ఇటీవల సుధాకర్ సతీమణి మాజీ కార్పొరేటర్ కంటెపూడి జయశీల మరణించడం బాధాకరం అన్నారు. జయశీల మృతిపట్ల సంతాపాన్ని తెలియజేశారు. సీపీఐ స్థానిక నాయకులు కాళ్ల ప్రకాశరావు, జి.ప్రసాద్, సీహెచ్.సైదులు, కాళ్ల ద్విజేంద్రకోమల్, కార్యక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కిటకిటలాడిన 'నడకుదురు'

విశాలాంధ్ర-చల్లపల్లి : కార్తీక మాసం పురస్కరించుకొని ప్రాచీన శైవక్షేత్రం చల్లపల్లి మండలం నడకుదురులోని శ్రీ బాలా త్రిపుర సుందరీ సమేత శ్రీ పృథ్వీశ్వరస్వామి వారి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి సేవలో తరించారు. క్యూలైన్ ద్వారా పృథ్వీశ్వర స్వామి వారిని - బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. దేవస్థానం అనువంశిక వేద పండితులు స్వామి వారికి - అమ్మవారికి విశేష అలంకరణ గావించి పూజలు చేశారు. అనంతరం భక్తులు ఆలయం చెంతనే ఉన్న దేవతావనంలో పరమ పవిత్రమైన, అరుదైన పాటలీ వృక్షాలు సందర్శించి లక్ష్మీ నారాయణ స్వామి వారిని, నాగేంద్ర స్వామిని దర్శించుకున్నారు. చల్లపల్లి కి చెందిన విజయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ నాగళ్ళ భీమరావు ఆధ్వర్యంలో స్కూల్ సిబ్బంది ఉసిరి చెట్టుకింద వన భోజనాలు చేసారు. చల్లపల్లి పరిసర గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు దేవస్థానానికి విచ్చేసి తమ గురుస్వాముల సమక్షంలో ఇరుముడులు కట్టుకుని, స్వామి వారిని దర్శించుకుని శబరిమల యాత్రకు తరలివెళ్లారు. కార్తీక మాసం ప్రాముఖ్యతకు అత్యంత అనుకూలంగా ఈ దేవస్థానం చెంతనే విశాలమైన కార్తీక వనం (ఉసిరి తోట)లో నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు చెందిన వేలాది మంది భక్త బృందాలు తరలి వచ్చి కార్తీక వన సమారాధన చేశారు. బాల బాలికలు ఉసిరి తోటలో ఆటలు ఆడి సందడి చేశారు. దేవాదాయ శాఖ ఈఓ యార్లగడ్డ వాసు, ఆలయ పెద్దల ఆధ్వర్యంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మహారాజశ్రీ 2వ అదనపు సివిల్ జడ్జి కోర్టు (సీనియర్ డివిజన్) విజయవాడ

IA NO: 37/ 2024 IN IP .NO: 50/2021
BETWEEN

పడ్డి రజనీకాంత్ .... పిటీషనర్

AND

R3 మెండు ప్రభు కుమార్
తండ్రి, ప్రసాదరావు, డోర్.నెం. 6-423-1, రమేష్ నాయుడు కాలనీ, కంకటవ, గూడూరు మండలం, కృష్ణా జిల్లా
... రెస్పాండెంట్ నెం.3

పై తెలిపిన **I.A. 37/2024**లో **రెస్పాండెంట్-3** అయిన మీరు కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపినా అందుకొను టలేదు కనుక మీ హాజరు నిమిత్తం తేది. **02-12-2024 సమయం 10:30 గం॥లకు** పై తెలిపిన న్యాయస్థానం నందు మీరు వ్యక్తిగతంగా హాజరై కావలెను. లేనియెడల మీకు వ్యతిరేకంగా తీర్మానించెదరు.

// By Court Order //

వాయిదా తేది : 02-12-2024
సమయం : 10:30 గం॥లకు

కె.సత్యసాయి కుమార్, న్యాయవాది
శ్రీసాయిదత్త టవర్, శేషాద్రిశాస్త్రి స్ట్రీట్, గవర్నరుపేట, విజయవాడ 520002
సెల్ : 9849306635

బహిరంగ ప్రకటన

నా క్లయింటు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండర్స్ బ్రాంచ్, మచిలీపట్నం** వారి సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియచేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరు డోరు నెం. 5-45 లో కాపురస్తులు **యర్రపోతు అర్జున వర ప్రసాద్ గారి కుమారుడు యర్రపోతు నాగరాజు**కు 26-05-2008వ తేదీన ఈ క్రింది **దస్తావేజు నెం. 3288/2008** షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరు గ్రామ కాపురస్తులు యర్రపోతు పెదబాల కోటయ్య గారి కుమారుడు అర్జున వర ప్రసాద్ గారి వలన రిజిస్ట్రరు దఖలు దస్తావేజు రీత్యా సంక్రమించి యున్నదనిన్ని, సదరు ఈ క్రింది షెడ్యూలులో దాఖలా స్థిరాస్థిని నా క్లయింటు బ్యాంకు నందు కుదవపరచి అప్పు తీసుకొనుటకు గాను దరఖాస్తు చేసుకొని యున్నారనిన్ని, అందుపైన ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజుల్లోగా లిఖితపూర్వకముగా తెలిపరచవలెను. లేని యెడల ఎటువంటి అభ్యంతరములు లేవని యెంచి తదుపరి గ్రంథములు జరుపబడునని యిందుమూలంగా తెలియ చేయడమైనది.

షెడ్యూలు

కృష్ణాజిల్లా మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గూడూరు మండలం తరకటూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన తరకటూరు గ్రామంలో ఉన్నటువంటి రీ సర్వే నెం. 373 రులో చ.గ. 484ల నివేశన స్థలము అందలి ఆర్.సి.సి. భవంతికి హద్దులు

తూర్పు : జిల్లా పరిషత్ రోడ్డు, **దక్షిణం** : యెడాలి ప్రభాకర రావు గారి ప్రహరీగోడ మరియు నా తాలూకు అనగా యర్రపోతు అర్జునరావు ప్రహరీగోడ సపోర్టు ఆనుకొని యర్రపోతు బాబూరావు మరియు రాము గార్ల స్థలము., **పడమర** : యర్రపోతు రామ్మోహనరావు గారి ఇల్లు, స్థలం, **ఉత్తరం**: శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం తాలూకు ప్రహరి మరియు నా తాలూకు (అనగా ఆ యర్రపోతు అర్జునరావు) ప్రహరీగోడ ఈ హద్దుల మధ్య చ.గ. 484 ల నివేశన స్థలము అందలి ఆర్.సి.సి. భవంతి & ఎ.సి.సి. కప్పుగల ఎరువుల గోడౌన్ మరియు దొడ్లచావిడితో సహా.

కంచర్లపల్లి దేవేంద్రప్రసాద్, అడ్వకేటు, మచిలీపట్నం
సెల్ : 9849797226

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండర్స్ బ్రాంచ్, మచిలీపట్నం** వారి సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరు గ్రామం డోరు నెం. 5-45రు కాపురస్తులు **యర్రపోతు అర్జునరావు** గారి కుమారుడు **యర్రపోతు** నాగరాజుకు ది.18-08-2022వ తేదీన ఈ క్రింది షెడ్యూల్లో దఖలు 17 సెంట్లు స్థిరాస్థిని కృష్ణాజిల్లా గూడూరు మండలం తరకటూరు గ్రామ కాపురసుతలు కోటప్రోలు ఆదినారాయణ గారి కుమార్తెయును వివాహరీత్యా యర్రపోతు నాగరాజు గారి భార్య కోటప్రోలు సునీత గారి వల్ల రిజిస్ట్రర్ దఖలు **దస్తావేజు నెం.8219/2022** రీత్యా యర్రపోతు నాగరాజు గారికి సంక్రమించియున్న దనీన్ని సదరు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని నా క్లయింటు యొక్క బ్యాంకు నందు కుదవ పరచి అప్పు తీసుకొనుటకు గాను దరఖాస్తు చేసికొని యున్నారనిన్ని అందుపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలోగా లిఖితపూర్వకముగా తెలియపరచవలెను. లేనియెడల ఎటువంటి అభ్యంతరము లేవని యెంచి తదుపరి గ్రంథములు జరుపబడునని యిందుమూలంగా తెలియ చేయటమైనది.

షెడ్యూలు

కృష్ణాజిల్లా మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గూడూరు మండలం తరకటూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరియున్నటువంటి తరకటూరు గ్రామ ప్రాంత ఆర్.ఎస్. నెం. 387/2 రుకు సరియగు రీ సర్వే నెం. 378-2-ఎ రులో **య.0.17** ట్లు లేక **0.0688** హెక్టార్లు శేరి మెరక భూమికి హద్దులు :

తూర్పు : కాట్రగడ్డ విష్ణుమూర్తి గారి భూమి, **దక్షిణం** : నా తాలూకా మిగలలిన భూమి అనగా కోటప్రోలు సునీత గారి మిగిలిన భూమి, **పడమర** : అప్పికట్ల సత్యనారాయణ మూర్తి గారి భూమి, **ఉత్తరం** : జడ్.పి. రోడ్డు. ఈ హద్దుల మధ్య య. 0.17 ట్లు లేక 0.0688 హెక్టార్లు శేరి మెరక భూమికి లోగడ నుండి యున్న యావత్తు యీజుమెంటు హక్కులతో సహా.

కంచర్లపల్లి దేవేంద్రప్రసాద్, అడ్వకేటు, మచిలీపట్నం
సెల్ : 9849797226

ఆక్రమణలు తొలగించేనా?

ప్రజాప్రతినిధుల ప్రస్తావన.. ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రికి వెళ్లే రోడ్డు ఆక్రమణల బారి నుంచి మోక్షం లభించే విషయం తాజాగా స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. మూడు మండలాలకు చెందిన పెద్దసంఖ్యలో రోగులు నిత్యం ఆసుపత్రికి రాకపోకలు సాగిస్తున్నారు. దీనికి తోడు ఇదే రహదారిలో మరికొన్ని ప్రైవేటు ఆసుపత్రులు, వివిధ పరీక్షాకేంద్రాలు కూడా కొనసాగుతున్నాయి. ఈ మార్గానికి ఉన్న ఒకే ఒక్క రహదారి కాస్తా ఆక్రమణలతో మూసుకుపోవటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది. ఈ క్రమంలో పలువురు స్థానికులు కొన్ని సంవత్సరాల క్రితమే ఆక్రమణల తొలగింపుపై అర్జీలు దాఖలు చేయగా, అధికారులు అప్పట్లో మార్కింగ్ ఏర్పాటు చేసి, త్వరలో ఆక్రమణలు తొలగిస్తామన్నా, ఏళ్ల తరబడి ఇది కార్యరూపం దాల్చలేదు. కాలక్రమంలో ఆసుపత్రిని ప్రభుత్వం సుమారు రూ.50కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసి, ప్రాంతీయ ఆసుపత్రి స్థాయిలో తీర్చిదిద్దినా, ఆక్రమణల ఊసు పట్టించుకున్నవారు లేరు. ఆసుపత్రికి అపత్కాల సమయంలో 108, ఇతర వాహనాల్లో ఆసుపత్రికి వెళ్లే రోగులకు ఆక్రమణ ఆటంకాల కారణంగా తీవ్రజాప్యం జరిగి, ప్రాణాంతక పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో ఈనెల 7వ తేదీన విస్సన్నపేటలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగాయి. వీటికి స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు సమావేశాల్లోనూ ఆసుపత్రి రహదారి ఆక్రమణల విషయాన్ని ఆయా సభ్యులు, ప్రస్తావించటంతోపాటు, పలువురు స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లటంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలో క్షేత్రస్థాయిలో ఆక్రమణలకు గురైన ప్రాంతాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఆక్రమిత గోడలపై అధికారులు ఏర్పాటు చేసిన మార్కింగ్ గురించి స్థానికులను విచారించగా, కొన్ని సంవత్సరాల క్రితమే వీటిని ఏర్పాటు చేసినట్లు వారు సమాధానమిచ్చారు. ఇప్పటికైనా ఆక్రమణల తొలగింపుపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నత లక్ష్యాలతో గమ్యం చేరాలి : ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి

విశాలాంధ్ర-ఘంటసాల: విద్యార్థులు సమయపాలన పాటిస్తూ పట్టుదల అంకితభావంతో ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని చదువులో మంచి ఫలితాలు సాధిస్తూ సమాజంలో గుర్తింపు పొందాలని ఎస్ఐ కె. ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఘంటసాల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎం.శరత్‌కుమార్ అధ్యర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఘంటసాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి సమగ్రంగా వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ప్రతిక్షణం చదువుపై శ్రద్ధ వహించి వృద్ధిలోకి రావడం ద్వారా తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలన్నారు. ఆదివారం వంటి సెలవు రోజులలో గ్రంథాలయాలను వినియోగించుకోవాలన్నారు. ఎస్ఐని గ్రంథాలయ అధికారి ఎం.శరత్‌కుమార్ శాలువాతో సత్కరించారు. విద్యార్థులకు 'వాతావరణం మార్పులు, నష్టాలు' అంశంపై వ్యాసరచన పోటీలు జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం శరత్ కుమార్, స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు శివ నాగలక్ష్మి, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాట్య శిల్పారామం సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-కూచిపూడి : నాట్య క్షేత్రమైన కూచిపూడి వేదాంతం రాధేశ్యాం నాట్య శిల్పారామం ప్రాంగణంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి భావ ముంచెత్తాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అన్నమాచార్య ప్రాజెక్టు నిర్వహణలోపార్వతి కళ్యాణం హరికథ వీనులకు విందుగా సాగింది. హరికథ భాగవతారిణి పురాణం విజయలక్ష్మి (రాజమహేంద్రవరం) శ్రావ్యమైన గాత్రంతో నిర్వహించిన ఈ కథకు పొణ్యందక్షిణామూర్తి (విజయ వాడ) వయోలిన్ పై, మెహర్ బాబా (చల్లపల్లి) మృదంగంపై సహకరించి హరికథకు జీవం పోశారు. అలాగేనాట్యలెజెండ్.వేదాంతం రాధేశ్యాం శిష్యురాండ్రు కూచిపూడి నాట్య విద్యార్థి నులైనసోదరీమణులుగీతాకృష్ణ, హర్షరకృష్ణ (నెల్లూరు) బుడిబుడి అడుగులతో ప్రదర్శన నిర్వహించారు. అలాగే టి.హన్విక సాయి, తపస్య, శ్రీ షణ్ముఖ ప్రియ(గుడివాడ)లు గజ్జెపూజా నిర్వహించారు.

గొల్లనపల్లిలో రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర-గన్నవరం : గొల్లనపల్లిలో సిమెంటరోడ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు దాసరి విజయరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప సర్పంచ్ యనమదల సుబ్బారావు ఆదివారం పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ బొబ్బ సాంబశివరావు,గొల్లనపల్లి జిల్లా పరిషత్ పాఠశాల చైర్మన్ కొలుసు రాంబాబు టీడీపీ నాయకులు గణపవరపు వెంకయ్య,జనసేన నాయకులు వెంగల పవన్, సీపీఐ నాయకులు వెంగల శివయ్య, గ్రామస్తులు పల్లగాని వేణు, జి పెద్ద వెంకయ్య, దోమ రవి తదితరులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న కవి సమ్మేళనాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఆదివారం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి ప్రభుదాస్ అధ్యక్షులు నిర్వహించిన కార్యక్రమంలో వి కేశవరావు డాక్టర్ ఆర్ ఎన్ శంకరానంద్ కవయిత్రులు దివి ఝాన్సీ సింహాద్రి పద్మ ప్రముఖ చిత్రకారుడు చిదంబరం శాస్త్రి కవి రచయిత జి సూర్యనారాయణ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఏ వీర కుమారి లతోపాటు పలువురు పాల్గొని నిర్వహించిన కవి సమ్మేళనం ప్రత్యేకంగా ఆకట్టుకుంది అనంతరం విద్యార్థులచే పుస్తక పఠనం చేయించి పట్టణం యొక్క ఆవశ్యకతను అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో కవి సమ్మేళనం

విశాలాంధ్ర-పెదపారుపూడి : వెంట్రప్రగడ గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ ఆర్ రంగనాథన్‌ల గురించి కవి సమ్మేళనం విద్యార్థులచే గ్రంథాలయాలపై అవగాహన తదితర అంశాలపై ఆదివారం నిర్వహించినట్లు ఆ గ్రంథ పాలకుడు ఎస్ రహీం ఆదివారం తెలిపారు.

రఘునందన్‌కు ఎక్స్‌రే జాతీయ కవిత పురస్కారం

విశాలాంధ్ర-తిరువూరు: ప్రముఖ కవి, అభ్యుదయ రచయితల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి రేపాక రఘునందన్ కు ఎక్స్ రే సాహితీ సంస్థ జాతీయ స్థాయిలో నిర్వహించిన రచన కవితల పోటీలో " మా ఊరి గొడుగై" కవితకు ఉత్తమ కవితా పురస్కారం లభించింది. ఈ జాతీయ పురస్కారాన్ని ఆదివారం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ హాల్ లో ప్రముఖ సాహితీ వేత్తలు మొండెపు ప్రసాద్, మంగారి రాజేందర్, సంస్థ అధ్యక్షుడు కొల్లూరి, ప్రధాన కార్యదర్శి బి.ఆంజనేయ రాజు ప్రదానం చేశారు.

శాఖాహారమే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ రమణ మహర్షి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో "మహా కరుణ శాఖాహార" ర్యాలీ ఆదివారం వ్యాపార కేంద్రమైన కూచిపూడి, పెదపూడి గ్రామాల్లోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పిరమిడ్ కేంద్ర నిర్వాహకులు నాంచారయ్య, కోట చలం, పొన్నగంటి కోటేశ్వరరావు, తోట విజయలక్ష్మి, స్వర్ణలత, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-ఘంటసాల: మండల పరిధిలోని కొడాలి శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ వార్షికోత్సవ చిత్రలేఖనం తదితర పోటీలు గ్రంథాలయ అధికారి ఎం. సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, ఆధునిక విజ్ఞాన గని అని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి ఎం. సుబ్బారావు బహుమతులు ప్రదానం చేశారు.

సర్పంచులకు 104 సిబ్బంది వినతులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : రాష్ట్ర ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో 104 వైద్య సేవలు అందించాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తదితర అంశాలతో కూడిన వినతి పత్రాలను పెదపారుపూడి గ్రామ సర్పంచ్ చప్పిడి సమీర, జువ్వనపూడి సర్పంచ్ నీలపాల పేరేసుకు వినతి పత్రం అందించినట్లు 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి ఆర్ ఫణి కుమార్ డిఈఓ ఎస్ వెంకటతేజ తెలిపారు.

నారా రామ్మూర్తి మృతికి ఎమ్మెల్యే రాము సంతాపం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డులోని ప్రజావేదికలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం నారా రామ్మూర్తి నాయుడు సంతాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ్మూర్తి అకాల మరణం బాధాకరమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లఘు నాటికల పోటీలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం, స్థానిక రాజేంద్రనగర్ లోరి గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు ఆదివారం లఘు నాటికల పోటీలను రచిత వసుధ బస్వేశ్వరరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికార్లు బీరం వెంకటరమణ, పి. శాంతి, సభ్యులు డిఆర్‌బి ప్రసాద్, అవిరినేని వెంకటేశ్వరరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన వరి



విశాలాంధ్ర-కూచిపూడి : అల్పపీడనంతో వీచినగాలులకు పలు ప్రాంతాలలో వరిపైరు నేల కొరిగింది. మండలంలోని పెదపూడి, అయ్యంకి, కారకంపాడు, మొవ్వ, నరసింపాలెం, గూడపాడు, మొవ్వపాలెం, వేములమడ, పెదముత్తేవి, మంత్రి పాలెం, నిడుమోలు, కొండవరం తదితర ప్రాంతాలలో సాగైన ఎం టీ యు 1061, యంటి యు 1318 తదితర రకాలు నేలవాలాయి. కొన్ని ప్రాంతాలలోనైతే చాపచుట్టలా పడిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మిషన్ కోతకు అనుకూలంగా ఉండని ఈ పొలాలు కూలీలతో అధిక చెల్లించి కోయించాల్సి ఉంటుంది.

గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు : తుంగల

విశాలాంధ్ర-మచిలీపట్నం : గ్రామాల్లోని పేదలకు నిరంతరం ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని డాక్టర్ తుంగల పవన్ కుమార్ అన్నారు. ఆదివారం నగర శివారులోని బందరు కోట పరిసర ప్రాంత ప్రజలకు స్థానిక మచిలీపట్నం నగరంలోని అశ్విని హాస్పిటల్ సౌజన్యంతో డా.తుంగల పవన్‌కుమార్ ఆధ్వర్యంలో 21వ డివిజన్ సచివాలయం బిల్డింగ్‌లో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. అనంతరం డా. పవన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక బుట్టాయిపేటలో అశ్విని హాస్పిటల్‌లో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా వైద్యం అందించబడునని తెలిపారు. ప్రతి వారం మచిలీపట్నంలోని గ్రామాల్లో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. అలాగే డా. జాహ్నవి మాట్లాడుతూ బందరు మండలంలోని అన్ని గ్రామాల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు చిన్న పిల్లలకు ఉచితంగా త్వరితంగా వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. డా.సాయి శివ భావన మాట్లాడుతూ మచిలీపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో పేద, మధ్య తరగతి ప్రసూతి మహిళలకు మరియు స్త్రీల సమస్యలకు వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. అలాగె డా.రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ బందరు మండలంలోని అన్ని గ్రామాల్లో దంత సమస్యలతో బాధపడే పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందరు కోట పరిసర ప్రాంత ప్రజలు, అర్ ఎం పి లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు మద్దతు ధర కల్పిస్తున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే యరపతినేని

విశాలాంధ్ర-దాచేపల్లి: పత్తిలో నాణ్యతా ప్రమాణాలు పాటించే రైతులకు ప్రభుత్వం ఖచ్చితంగా మద్దతు ధర కల్పిస్తుందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. దాచేపల్లి, గురజాల వ్యవసాయ మార్కెట్‌ యార్డు పరిధిలో ఉన్న లక్ష్మీ గణపతి కాటన్‌ మిల్లులో ఆదివారం సీసీఐ (కాటన్‌ కార్పొరేషన్‌ ఆఫ్‌ ఇండియా) ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యరపతినేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికి కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 7,521 చొప్పున ప్రభుత్వం ఇస్తున్నట్లు చెప్పారు. దాంతో రైతు పక్షపాతి అయిన ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యార్డు కార్యదర్శి సూరే శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ క్రాప్‌ చేయించిన ప్రతి రైతు కూడా తమ పేర్లను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో నమోదు (రిజిస్ట్రేషన్‌) చేసుకోవా లని కోరారు. ఆ తర్వాత మాత్రమే రైతులు తమ పత్తిని మిల్లుకు తీసుకురావాలని సూచించారు. 8 శాతం లోపు తేమ ఉన్న పత్తికి రూ 7,521 చొప్పున మద్దతు ధర (క్వింటా) ఇస్తున్నట్లు చెప్పారు. 12 శాతం లోపు తేమ ఉన్న పత్తిని కూడా అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. అయితే ప్లాస్టిక్‌ గోతాల్లో కాకుండా లూజు పత్తిని మాత్రమే తీసుకురావాలని కోరారు. యార్డు పర్యవేక్షకులు చింత మళ్ళ వెంగయ్య, మాగంటి సాంబశివరావు, సీసీఐ బయ్యరు సాంబ శివరావు, మిల్లు యజమాని బుచ్చయ్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు, కూటమి శ్రేణులు, యార్డు ఉద్యోగులు పాల్గొన్నారు.

నారా రామ్మూర్తి మృతి రాష్ట్రానికే తీరని లోటు : మాజీ ఎమ్మెల్యే మక్కెన

విశాలాంధ్ర-వినుకొండ : ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మరణం రాష్ట్రానికే తీరని లోటని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్‌ నాయకుడు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. చంద్రగిరి, చిత్తూరు జిల్లా రాజకీయాల్లో క్షేత్రస్థాయిలో ఎంతో కృషి చేసిన ఆయన లేని లోటు పూడ్చలేదన్నారు. ఆయనతో పాటు ముఖ్య మంత్రి చంద్రబాబు సోదరుడు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతికి వినుకొండ టీడీపీ పలువురు ముఖ్య నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మక్కెన నారా రామ్మూర్తి శాసన సభ్యుడిగా కూడా 1994 నుంచి 1999 మధ్య చంద్రగిరి నియోజక వర్గం అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డి.ఎల్‌.డి.ఎ. ఛైర్మన్‌ లగడ పాటి వెంకట్రావు, పెమ్మసాని నాగేశ్వరరావు, ఆళ్ల మన్న య్య, గంధం సుబ్బారావు, పాల్గొన్నారు.

57వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-అమరావతి: జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రమైన అమరావతి లోని శాఖ గ్రంథాలయ ప్రాంగణంలో అమరావతి గ్రంథాలయ ఇన్చార్జి ఎం వెంకాయమ్మ సారధ్యంలో మండల పరిధిలోని వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు డాన్స్‌ పోటీలు, చదవటం, చదివించడం వివిధ అంశాలపై కథ రూపాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గ్రంథాలయ స్థలదాత తలం బ్రహ్మయ్య కోడలు టీ తనుజ పాల్గొని పర్యవేక్షించారు. వివిధ పాఠశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీయులు పాల్గొన్నారు.

బకాయిలను చెల్లించేందుకు షెడ్యూల్‌ విడుదల చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించుటకు ప్రభుత్వం వెంటనే షెడ్యూల్‌ విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షుడు చాంద్‌భాషా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మెడికల్‌ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఏపీ జీఈఎ కార్యాలయం నందు ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌ భాషా మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ నెట్‌వర్క్‌ హాస్పిటల్స్‌ నందు నగదు రహిత చికిత్సను అందించే విధంగా ప్రభుత్వం పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈహెచ్‌ఎస్‌ కింద తమ వద్ద నుంచి నెలకు రూ. 220 నుంచి 330 వరకు వసూలు చేస్తున్న ప్రభుత్వం మాకు ఎటువంటి నగదు రహిత చికిత్స అందించడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో నెట్‌వర్క్‌ హాస్పిటల్స్‌ యాజమాన్యంతో చర్చించి ప్రభుత్వం ఇప్పటికైనా విశ్రాంత ఉద్యోగులకు, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్సను అందించే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పెండింగ్‌ బకాయిలను కూడా తక్షణమే విడుదల చేయుటకు షెడ్యూల్‌ ఖరారు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌ ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్‌. మత్తయ్య, జిల్లా ఆర్గనైజింగ్‌ సెక్రటరీ హనుమంత రావు, ఉపాధ్యక్షులు రామారావు, గాలిబ్‌ తదితరులు పాల్గొన్నారు.

19న విజయవాడలో విశ్రాంత ఉద్యోగుల మహాధర్నా

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్‌ : యునైటెడ్‌ బ్యాంక్‌ రిటైరీస్‌ ఫెడరేషన్‌, ఏపీ బ్యాంక్‌ రిటైరీస్‌ ఫెడరేషన్‌ సంయుక్త పిలుపు మేరకు అనేక సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు విజయవాడ అలంకార్‌ కూడలి వద్ద రాష్ట్రస్థాయి మహాధర్నాను చేపట్టనున్నట్లు జిల్లా బ్యాంక్‌ విశ్రాంత ఉద్యోగుల కోఆర్డినేషన్‌ కమిటీ ప్రధాన కార్యదర్శి కేవీబీ మురళీ కృష్ణారావు తెలిపారు. స్థానిక బ్రాడీపేట బ్యాంకు ఉద్యోగుల భవనం(బ్యాంకర్స్‌ క్లబ్‌)లో ఆదివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా ఉన్న పెన్షన్‌ విధానాన్ని పునఃసమీక్షించాలని, పెన్షన్‌ చెల్లింపుల్లో స్పెషల్‌ ఎలివెన్సులను పరిగణలోనికి తీసుకోవాలని, మెడికల్‌ ఇన్సూరెన్స్‌లో చెల్లిస్తున్న ప్రీమియంను తగ్గించాలని, తాము చెల్లించే ప్రీమియంలో బ్యాంక్‌ తన వాటాను చెల్లించాలని, పెన్షన్‌దారులు తీసుకున్న లోన్లు 10 సంవత్సరాలలోపు కట్టినా కానీ కోర్టుల ఆదేశాలను లెక్క చేయకుండా 15 సంవత్సరాల వరకు రికవరీ చేయటం వెంటనే ఆపేయాలని, ఇండియన్‌ బ్యాంక్‌ అసోసియేషన్‌ బ్యాంక్‌ ఉద్యోగులతో జరిపే చర్చలలో యునైటెడ్‌ బ్యాంక్‌ రిటైరస్‌ ఫెడరేషన్‌ సభ్యులను భాగస్వాములను చేయాలని, ప్రైవేట్‌ బ్యాంకు రిటైరీస్‌లకు కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలనే డిమాండ్‌లతో ఈ మహాధర్నా చేపట్టామని తెలిపారు. బ్యాంకులు, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. అధ్యక్షులు కె. హరిబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి వై. కోటేశ్వర రావు, నాయకులు ఎస్‌ఆర్‌ ఎస్‌ శ్యామ్‌, వై. హనుమంతరావు, ఎంపీ పుల్లయ్య, ఏ. వెంకయ్య, పి. శివాజీ, విజయ ప్రకాష్‌, ఎన్‌వీ సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యే... అన్ని సమస్యలకూ పరిష్కారం

- షాద్‌ నగర్‌ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌

విశాలాంధ్ర-నరసరావుపేట : విద్యనే అన్ని సమస్యలకూ పరిష్కారమని, రజకులు ధోబి ఘాట్‌లు కాకుండా విద్యా వసతుల అభివృద్ధి గురించి అడగాలని తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా షాద్‌ నగర్‌ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ అన్నారు. రజకుల అన్నదాన ధర్మసత్రం ఆధ్వర్యంలో నరసరావుపేట నియోజకవర్గంలోని కోటప్పకొండలో నిర్వహించిన రజకుల వనసమారాధన, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో షాద్‌ నగర్‌ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రజకులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాలకులకు ధోబీ ఘట్ల ఏర్పాటు కోసం అడగవద్దని కోరారు. విద్యనే అన్ని సమస్యలకూ పరిష్కారమని, మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రెసిడెన్షియల్‌ స్కూల్‌ల కోసం, విద్యా వసతుల కోసం వినతులు సమర్పించాలని కోరారు. రజకులు అన్ని రంగాల్లో రాణించి రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు, శాసనమండలి సభ్యులు దువ్వరపు రామారావు, ఆంధ్రప్రదేశ్‌ రజక కార్పొరేషన్‌ డైరెక్టర్‌ గుర్రపుసల రామకృష్ణ, నరసరావుపేట పట్టణంలోని టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెగా కంటి వైద్య శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-తుళ్లూరు : రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు హెచ్‌ఎస్‌ఆర్‌ కళ్యాణ మండపంలో ఆదివారంజరిగిన మెగా కంటి వైద్య శిబిరాన్ని డీఎస్పీ మురళీకృష్ణ రిబ్బన్‌ కట్‌ చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని నిర్వాహకులు బండ్ల చారిటబుల్‌ ట్రస్ట్‌ అధ్యక్షులు బండ్ల పట్టాభి రామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు జొన్నలగడ్డ కిరణ్‌, జమ్ముల అనిల్‌ కుమార్‌, బండ్ల పట్టాభిరామయ్య, జమ్ముల హరికిరణ్‌(బాబీ), గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాటా అప్పారావు, పాటిబండ్ల జయకృష్ణ, మూల్పూరి రాంబాబు, కొమ్మినేని రఘు, కొల్లి నరేంద్ర, గద్దె బాబు, బండ్ల సూరిబాబు, బండ్ల కోటేశ్వరరావు, మల్లెల శ్రీరాములు, మేకల చిన్నబ్బాయ్‌ తదితరులు పాల్గొన్నారు.

వీరారాధన ఉత్సవాల గోడప్రతులను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక వీరారాధన ఉత్సవాల గోడప్రతులను, ఎడ్ల బండలాగుడు బల ప్రదర్శన కరపత్రాలను మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. వీరుల దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 9 శతాబ్దాల చరిత్ర కలిగిన వీరారాధన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. మందపోరు రోజున కుల మతాలకు అతీతంగా నిర్వహించే చాపకూడు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఉత్సవాలలో ఎడ్ల బండ లాగుడు బల ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుకు గ్రామ ప్రజలను అభినందించారు. వీర్ల దేవాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి ఉత్సవ కమిటీకి సూచనలు చేశారు.

ప్రత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని అడిగొప్పల లక్ష్మీ నరసింహ కాటన్‌ అండ్‌ జిన్నింగ్‌ మిల్లులో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కాటన్‌ కార్పొరేషన్‌ ఆఫ్‌ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం నుంచి ప్రత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేట్‌ మార్కెట్‌లో ప్రత్తి ధర తక్కువగా ఉండటంతో రైతులను ఆదుకోనేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. సీసీఐ నిబంధనలు ప్రకారం మద్దతు ధర నిర్ణయించడన్నారు. కొనుగోలు సమయంలో కమీషన్లు అడిగితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. దళారులను ఆశ్రయి ంచకుండా నాణ్యమైన ప్రత్తిని కొనుగోలు (సీసీఐ) కేంద్రానికి తీసు కొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన రూ. 7525ల మద్దతు ధరకు అమ్ము కోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రత్తి రైతులు వినియోగం చుకోవాలని కోరారు. పంగులూరి పుల్లయ్య, పి. అంజయ్య, దుర్గెం పూడి జానికీరామయ్య, దారా రాఘవరావు, యాగంటి వెంకటే శ్వర్లు, యాగంటి నరేష్‌, నలబోతు అప్పారావు తదితరులు ఉన్నారు.

మహిళా బాల గ్రంధాలయంలో 'మ్యూజికల్‌ చైర్స్‌-డాన్స్‌ పోటీలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన గార్డెన్స్‌లో ఉన్న మహిళా బాల గ్రంధాలయం నందు విద్యార్థినీ, విద్యార్థులకు మ్యూజికల్‌ చైర్స్‌, డాన్స్‌ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారులు బి. శకుంతల, పి. సత్య శిరీష పేర్కొన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నిర్వహించిన ఈ పోటీలను ప్రముఖ వ్యాపారవేత్తలు డి.కృష్ణమూర్తి, సీహెచ్‌. సురేందర్‌ రెడ్డి, ఎం.విశాల్‌ కుమార్‌ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి పి.సుధాకర్‌, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ఎస్‌ వివిఎన్‌ కాలనీ శాఖ నందు ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు :

గుంటూరు పట్టణంలోని ఎస్వీఎన్‌ కాలనీ శాఖ గ్రంథాలయం నందు ఆదివారం ఉదయం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 4వ రోజు ఘనంగా నిర్వహించినట్లు గ్రంథాలయ రికార్డ్‌ అసిస్టెంట్‌ బి.వెంకాయమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'చదవటం మాకిష్టం కార్యక్రమం','కథలు చెప్పించడం'-'కథల చిత్రాలు' చదివించే కార్యక్రమాన్ని చేపట్టారు. నారాయణ స్కూల్‌ టీచర్‌ నాగార్జున ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 26 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మెంబర్స్‌, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడుకు నివాళి

విశాలాంధ్ర-తాడికొండ : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు అకాల మరణాన్ని చింతిస్తూ నియోజవర్గ కేంద్రమైన తాడికొండ టీడీపీ కార్యాలయం ఆవరణలో ఆదివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. రామ్మూర్తి నాయుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు టి.ప్రసన్న, డి.ఏసుబాబు, బండ్లమూడి లింగయ్య, మద్దుల సాయి, ముదిగొండ సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో విశేష స్పందన

- స్వతంత్ర అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మార్చి 2025లో జరగబోవు కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా రెండు జిల్లాల్లో పర్యటన అపూర్వ స్పందన లభించిందని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న లగడ పాటి వేణుగోపాల్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టబద్రుల ఎన్నికల ప్రచారంలో ఇప్పటివరకు కృష్ణ-గుంటూరు ఉమ్మడి జిల్లాల్లోని 33 నియోజకవర్గాల్లో 30 నియోజకవర్గాలు తన పర్యటనను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఎక్కడికి వెళ్ళినా కూడా మంచి స్పందనతో స్వాగతించటం సంతోషం కలిగిందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పర్యటించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యాప్‌ల సమస్యతో సతమతమవుతూ ఉన్నామని ప్రధాన ఉపాధ్యాయులు 90శాతం పైగా తమ అభిప్రాయాన్ని తెలిపారన్నారు. పీఎఫ్ రుణాల సమస్య, పదవీ విరమణ ప్రయోజనాలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు, అధ్యాపకులకు ఉద్యోగ భద్రతను కల్పన తదితర సమస్యలు తన దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ అధికారులు స్పష్టంగా ఒరిజినల్ డిగ్రీ, ఆధార్ ఉంటే చాలు పట్టబద్రుల ఓటు హక్కుకు అర్హులు అని మీడియా ద్వారా అనేక సందర్భాల్లో ప్రకటించినప్పటికీని సచివాలయం నుంచి క్రింది స్థాయి అధికారుల వరకు కొన్నిచోట్ల టెన్త్, ఇంటర్ కావాలని మరికొన్ని చోట్ల అటెస్టెడ్ అధికారి సంతకం కావాలని అప్పుడప్పుడే వచ్చి సమయం అయిపోయిందని అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికిని ఇలాంటి సమస్యలతో అనేకమంది పట్టభద్రులు ఓటు హక్కు కలకుండా గండి కొడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వేణుగోపాల్ తెలిపారు.

చదవటం నాకిష్టం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: స్థానిక గ్రంథాలయంలో ఆటల పోటీలు నిర్వహించారు. చదవటం నాకిష్టం ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులచే పుస్తక పఠనం, కథలు చదివించటం, కథలు చెప్పించటం చేశారు. గ్రంథాలయ అధికారి బి అరుణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయమునకు వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహమ్మారి 'మధుమేహం'

- ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ నటరాజ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం శరీరంలోని ప్రతి అవయంపై ప్రభావం చూపి వాటి అంతర్నిర్మాణంలోనూ పని తీరులోనూ మార్పులకు దారితీస్తుందని న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.నటరాజ అన్నారు. 'ప్రపంచ మధుమేహం నిరోధక' మాసం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలో ఉన్న ఎస్‌హెచ్‌ఓ సమావేశ మందిరం నందు 'మధుమేహ బాధితులలో మెదడు-నరాల సమస్యలు' పై ఎస్‌హెచ్‌ఓ, హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా నిర్వహించిన 'శాస్త్రీయ అవగాహన సభ', 'ఉచిత వైద్యశిబిరం' ఆదివారం జరిగింది. డాక్టర్ నటరాజ మాట్లాడుతూ దీర్ఘకాల మధుమేహ బాధితులలో రక్తంలో అధిక శాతం షుగర్ ఉండటం వలన మెదడు, నరాలు అనేక విధాలుగా ప్రభావిత మవుతాయన్నారు. ముఖ్యంగా మెదడులోని రక్తనాళాలు సన్నబడిపోవటం, రక్త ప్రసరణ తగ్గిపోవటం, వాటి అంతర్ నిర్మాణంలో మార్పులు చోటు చేసుకోవడం, పక్షవాతంకు గురికావడం వంటి సమస్యలు తలెత్తాయని పేర్కొన్నారు. నరాలలో రెండు రకాల సమస్యలు తలెత్తుతాయని వీటినే ఫెరిఫరల్ న్యూరోపతి, అటనామిక్ న్యూరోపతిగా పేర్కొంటారన్నారు. ఫెరిఫరల్ న్యూరోపతిలో పరదీయ నాడులలో అసాధారణ మార్పులు వచ్చి స్పర్శ తగ్గిపోవడం జరుగుతుందని, దీంతో శరీరం మీద గాయాలైనప్పుడు నొప్పి అనేది తెలియకుండా ఉండటం జరుగుతుందన్నారు. అందు వలనే మధుమేహ బాధితులు పుండ్లను నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని, అలా నిర్లక్ష్యం చేయడం వలన పుండు పెరిగి ప్రమాద కరంగా మారతాయని చెప్పారు. డాక్టర్ సేవ కుమార్ మాట్లాడుతూ మధుమేహ బాధితులు మెదడు, నరాల సమస్యలను ఏమాత్రం అశ్రద్ధ చేయకూడదన్నారు. రక్తంలో షుగర్ శాతంను సాధారణ స్థాయిలో ఉంచుకోవడం ఈ సమస్యలను అధిగమించ్చవచ్చున్నారు. టి.ధనుంజయరెడ్డి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, కార్య దర్శి సతీష్, సభ్యులు సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, లక్ష్మీ నారాయణ, ఎస్‌హెచ్‌ఓ మేనేజర్ పి.నిర్మలరాణి పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన వీవీఐటీ బాలోత్సవ్-2024

విశాలాంధ్ర-పెదకాకాని : మూడు రోజులపాటు వైభవంగా జరిగిన ప్రపంచ తెలుగు బాలల పండుగ వీవీఐటీ బాలోత్సవ్-2024 వేడుకలు బాలబాలికల తీపి గుర్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధురానుభూతుల మధ్య ఘనంగా ముగిసాయి. వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో మూడు రోజులపాటు కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలకు దేశవ్యాప్తంగా వందలాది పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొనగా మూడు రోజులపాటు 25000 మంది ప్రేక్షకులు ఈ వేడుకకు హాజరయ్యారు. 20 అంశాలు 61 విభాగాలుగా జరిగిన ఈ పోటీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటుగా రెండు ప్రత్యేక బహుమతులను పోటీదారులకు అందించారు. బాలల వికాసం సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయుటలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ పోటీలకు తొలి రోజు నుంచి విశేష స్పందన లభించి భారీ స్థాయిలో జనసందోహం హాజరయ్యారు. మూడు రోజులపాటు విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. చివరి రోజైన మూడవరోజు విచిత్ర వేష ధారణ, శాస్త్రీయ, జానపద బృంద నృత్యాల నడుమ వీవీఐటీ ప్రాంగణం కోలాహలం నెలకొన్నది. జానపద నృత్యాలు ప్రేక్షకులను ఉర్రూతలు ఊగించాయి. 52 బృందాలు 3 వేదికల వద్ద జాతర వాతావరణాన్ని సృష్టించాయి. 36 శాస్త్రీయ నృత్య బృందాలు 2 వేదికలపై ఉత్సాహంగా సాగాయి. విచిత్ర వేషధారణ పోటీలలో పాల్గొన్న చిన్నారులు విశేషంగా ఆకర్షించారు. వారు ప్రదర్శించిన ప్రదర్శనలు తెలుగు కళలను సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉన్నాయి. మట్టితో బొమ్మలు, కాగితపు చేతి బొమ్మలు అంశాలలో చిన్నారులు ఆసక్తిగా పాల్గొని ఆకృతులను రూపొందించారు. భాష సాహిత్యంపై పట్టు ఉంటే జీవితంలో విజయం సులువని తెలిపారు. వైవిధ్యం గల సంస్కృతి, భాషా మన సొంతమని, వాటిని పరిరక్షించాలన్నారు. కళలు ఆనందంతో పాటు, ఉపాధి అవకాశాలు వస్తాయని తాను నమ్ముతానని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీకి కూడా సృజనాత్మకత అవసరమని చెప్పారు. సృజనాత్మక, నాయకత్వం లాంటివి కళలలో ఉంటాయని తెలిపారు.

అర్హులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల: రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ నరసరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణరాజు అన్నారు. మండలంలో మాచవరం గ్రామంలో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేయాలంటూ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం పట్టణాలలో ఉన్న పేదలకు 2 సెంట్లు, గ్రామాలలో ఉన్న పేదలకు 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇస్తామని వాగ్దానము చేసిందని, ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఇళ్ళు నిర్మాణాలకు రూ.5లక్షలు ఇవ్వాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకములను సక్రమంగా అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, నాయకులు సిహెచ్ శ్రీనివాసరెడ్డి, కె.అంజిరెడ్డి, గాయం శ్రీనివాస రెడ్డి, వై.వెంకటరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలతో పాటు రూ.5 లక్షలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలాల మంజూరుతో పాటు రూ.5 లక్షలు ఇవ్వాలని, గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిరుపేదల నుంచి ఆదివారం మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో అర్జీలను సీపీఐ నాయకులు పూర్తి చేశారు. సోమవారం గ్రామ, వార్డు సచివాలయం దగ్గర అర్జీలను వ్యక్తిగతంగా అందించాలని, అనంతరం సచివాలయాల దగ్గర జరిగే ఆందోళన కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. సీపీఐ నాయకులు జవ్వాది సాంబశివరావు, జాన్ సైదా, చిట్టి బొమ్మ శ్రీనివాసరావు, బాజీ పాల్గొన్నారు.

ధూమపానం, కాలుష్యాలతో 'శ్వాసకోశ వ్యాధులు'

- ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శ్రీదేవి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వృద్ధాప్యం, ధూమపానం, వాతావరణ కాలుష్యాల వల్ల ఈ మధ్య ఎక్కువగా శ్వాసకోశ వ్యాధులు పెరుగుతున్నాయని కిమ్స్ శిఖర హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ డీఎస్ఎస్వీ శ్రీదేవి అన్నారు. నేడు అధికంగా ఉన్న సీజనల్ వ్యాధుల పట్లనూ అప్రమత్తంగా ఉండాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని హెచ్చరించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు'పై ఆరోగ్య సభ అవగాహన సంస్థ సీనియర్ సభ్యులు కళ్యాణం చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా దగ్గు,ఆయాసం, ఉబ్బసం, పిల్లి కూతలు, క్షయ, నెమ్ము, సీఓపీడీ, ఐఎల్‌డీ, గురక, నిద్రలేని సమస్యలు, అలర్జీ, వారసత్వంగా వచ్చే ఊపిరితిత్తుల ఇబ్బందులు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి లక్షణాలు రాకుండా చూసుకోవాల్సిన జాగ్రత్తలు-పరీక్షలు, అధునాతన వైద్య పద్దతులపై, పెద్దవారు వేయించుకోవాల్సిన టీకా (వ్యాక్సినేషన్)గురించి ఆరోగ్యాభిలాషులకు అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ వయస్సు పైబడిన కొద్దీ ఊపిరితిత్తుల పని తీరు దెబ్బతింటుందని, శ్వాసకోశ వ్యాధులు ఎక్కువగా వస్తుంటాయని పేర్కొన్నారు. తగు జాగ్రత్తలు తీసుకుంటే శ్వాసకోశ బాధలకు గురికాకుండా ఉండొచ్చన్నారు. ప్రధానంగా ఆస్తమా, సీఓపీడీ, లంగ్ క్యాన్సర్ ఈ మధ్య ఎక్కువగా ఉంటున్నాయని, ఆస్తమా అయితే ఊపిరి పీల్చినపుడు..వదిలినపుడు శబ్దం వస్తుందని, ఛాతి బరువుగా అనిపిస్తుందని డాక్టర్ శ్రీదేవి వెల్లడించారు. తేమడ, దగ్గు ఇబ్బంది పెడుతుందని, ముక్కులు బిగుసుకుపోవటం, శ్వాస తీసుకోవటం కూడా బాగా ఇబ్బందిగా ఉండటం, ఒంటిపై దద్దుర్లు, పగుళ్లు కనిపిస్తే తక్షణమే డాక్టర్‌ను సంప్రదించాలని కోరారు. వ్యాధి నిర్ధారణకు స్పైరో మీటర్ పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుందని, ఆస్తమా నివారణకు ఇన్‌హెలర్ సహాయపడుతుందని చెప్పారు. శరీరానికి పడని ఆహార పదార్థాలు, నాన్ వెజిటేరియన్స్‌కి దూరంగా ఉండాలని, రోజుకి రెండున్నర లీటర్లు మంచినీరు తాగాలని సూచించారు. చల్లని వాతావరణంలో బయటికి వెళ్లరాదని, కుక్కలు, పిల్లలు లాంటి జంతువులను ఇంట్లో ఉంచరాదని, ఎక్కువ వ్యాయామం చేయకూడదని పేర్కొన్నారు. ఐస్‌క్రీములకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ శిఖర హాస్పిటల్స్ జీఎం నురుల్లా, ఎం.కుమార్, డాక్టర్ రవీంద్ర, చంద్రశేఖర్, రామ చంద్రరావు, అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట పట్టణం, సుగాలికాలనీ (డోర్ నంబర్: 2-258/B)కు చెందిన **కేతావతు మంత్రిబాయి** W/O **శ్రీనునాయక్** చెందిన డాక్యుమెంట్లు పోయినవి. చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నా తల్లి బాణావతు లక్ష్మీబాయి ద్వారా గిఫ్ట్ డీడ్ ద్వారా సంక్రమించిన **డాక్యుమెంటు నంబర్ 583/2024** రిజిస్టర్ కాబడిన లింకు **డాక్యుమెంట్ నంబర్ 10762/2011** దస్తావేజులను తీసుకొని ఈ నెల 21వ తేదీన సుగాలికాలనీ నుంచి నరసరావుపేట సెంటర్‌కు వస్తున్న సమయంలో దస్తావేజులు పోయినవి. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు.

సెల్ నంబర్ **9390533763**

సాగరమాత ఆలయంలో ప్రార్థనలు

విశాలాంధ్ర-విజయపురిసౌత్: విజయపురిసౌత్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ విచారణ గురువు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ మాట్లాడుతూ సర్వ మానవ పాపాలను తొలగించేందుకు దైవ కుమారుడైన ఏసుక్రీస్తు మానవ రూపాన్ని ధరించి సమస్త జీవకోటి ఆచరించాల్సిన విధి,విధానాలను వెలుగులోకి తెచ్చారని వెల్లడించారు. ఏసుక్రీస్తు సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. దైవ సందేశాన్ని పాటించి సమాజంలో మంచి వ్యక్తులుగా గుర్తింపు పొందాలని చెప్పారు.దివ్యబలి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తేరు ప్రదక్షిణలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతీ వరప్రసాద్‌ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇళ్లస్థలాలు వెంటనే పంపిణీ చేయాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్‌ అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో సీపీఐ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో అజాద్‌ నగర్‌ కాలనీలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు స్వయంగా అర్జీలు పెట్టిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలు గడిచిందని ఇంతవరకు ఇళ్ల స్థలాల పంపిణీ గురించి మాట్లాడలేదని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని వెంటనే అధికారిక చేయాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వమే నూతన అర్జీలను

ప్రింట్‌ చేసి రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ, సచివాలయ అధికారుల ప్రజలు పెట్టుకున్న అర్జీలను ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం పరిశీలించి, ప్రభుత్వమే రూ.5 లక్షలతో ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్‌ చేశారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు వెంటనే పంపిణీ చేయాలని గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు స్థలాలను వెంటనే పంపిణీ చేసి ఇల్లు కట్టుకునే వారికి రూ.5లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని ఆయన కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మూడు గ్యాస్‌ స్తంభాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని ప్రకటించి నందని అవి అర్హులైన అందరికీ అందడం లేదని ఉచిత గ్యాస్‌ ప్రకటించి రూ.6 వేల కోట్ల పైన రాష్ట్ర ప్రజలపై ట్రూ అప్‌ కరెంటు బిల్లుల భారాలు మోపటం అన్యాయ మని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను ఉపసంహరించుకోవాలని లేనియెడల మరో కరెంటు ఉద్యమం ప్రారంభమవు తుందని ఆయన హెచ్చరించారు. అర్జీలు రాసే కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జునరావు, షేక్‌మస్తాన్‌, జల్లి వెంకటేశ్వర్లు, అంగనూరు శీను, నూకల శ్రీనివాసులు, బందారు హనుమాదేవి, పేరమ్మ, బందారు సలోమి, బలిజేపల్లి పద్మ, గాజుల రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో అమ్మని జమ్మలమడక ఎస్సీ కాలనీ

విశాలాంధ్ర-మాచర్ల: ప్రభుత్వాలెన్ని మారినా గ్రామాలు అభివృద్ధికి నోచుకోవటం లేదు. గ్రామాలను తీర్చిదిద్దుతామంటున్న పాలకుల మాటలు హామీలకే పరిమితమవుతున్నాయి. ఇక్కడ మండలాభి వృద్ధి అధికారుల పర్యవేక్షణ లోపం గ్రామాలకు శాపంగా మారింది. ఇక విషయానికొస్తే మండలంలోని అమ్మని జమ్మల మడక గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందంటే ఆశ్చర్యం లేదు. దశాబ్దాలు గడుస్తున్నా గ్రామంలోని రహదారులు డ్రైనేజీ సౌకర్యం ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారని చెప్పవచ్చు. ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారికి విన్నవించుకున్నా ఫలితం శూన్యం అంటూ కాలనీ వాసులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి సమస్యలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాతీయ ఫార్మశీ వారోత్సవాలలో భాగంగా మెడికల్‌ క్యాంప్‌

విశాలాంధ్ర- తెనాలి: మండల గ్రామం బుర్రిపాలెంలోని ఇందిరా కాలనీ ప్రాథమిక పాఠశాల నందు ఎఎస్‌ఎన్‌ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఫార్మశీ వారోత్సవాలలో భాగంగా మెడికల్‌ క్యాంప్‌ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానికులకు బిపి, షుగర్‌, హిమోగ్లోబిన్‌, బ్లడ్‌ గ్రూపింగ్‌ మొదలగు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐపిఎ-ఎస్‌ఎఫ్‌ మెంటర్స్‌ జి.నందగోపాలకృష్ణ, పి.భార్గవి, ప్రెసిడెంట్‌, డ్యూటి డాక్టర్‌ ఎస్‌.సునీల్‌, ఎపిటిఏ-ఏపి స్టేట్‌ బ్రాంచ్‌ ప్రెసిడెంట్‌, కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ కె.వెంకటరమణ, ఎన్‌ఎస్‌ఎస్‌ మొదటి విభాగం, ఎఎస్‌ఎన్‌ ఫార్మసీ కళాశాల విద్యార్థులు, గ్రామ సర్పంచ్‌ పి.విజయలక్ష్మీ పాల్గొన్నారు.

నేడు బ్యాంక్‌ ఆఫ్‌ మహారాష్ట్ర బ్రాంచ్‌ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నగర పరిధిలోని గౌతమ బుద్ధ రోడ్డు ఆర్‌ అండ్‌ బీ బంగ్లా ఎదురు బాపూజీ మాన్సన్‌ భవనంలో బ్యాంక్‌ ఆఫ్‌ మహారాష్ట్ర బ్రాంచ్‌ను సోమవారం ప్రారంభిస్తున్నట్లు బ్రాంచ్‌ మేనేజర్‌ బాలస్వామి నాయక్‌ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్‌ హ్యాండి క్రాఫ్ట్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ లిమిటెడ్‌ వైస్‌ చైర్మన్‌ అండ్‌ మేనేజింగ్‌ డైరెక్టర్‌ ఎం.విశ్వ పాల్గొన్నారని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం 8.15 గంటలకు బ్రాంచ్‌ ప్రారంభోత్సవం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

రాజీవ్‌ రంజన్‌ మిశ్రా కమిషన్‌ను అంగీకరించేది లేదు

విశాలాంధ్ర-వినుకొండ : ప్రభుత్వం వేసిన రాజీవ్‌ రంజన్‌ మిశ్రా కమిషన్‌ రాజ్యాంగ వ్యతిరేక కమిషన్‌ అని వినుకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వినుకొండలో జరిగిన సమావేశంలో వినుకొండ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం నియ మించిన రాజీవ్‌ రంజన్‌ మిశ్రా కమిషన్‌ను అంగీకరిం చేది లేదని, రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీల స్థితిగతులను అధ్యయనం చేసే ప్రత్యేక కమిషన్‌ నియమించే అధికారం లేదని, రాజ్యాంగం లోని ఆర్టికల్‌ 338 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్‌ ఉండగా వేరొక కమిషన్‌ వేయటం తాము కోరుకున్న విధంగా తమ రాజకీయ ఓటు బ్యాంకు ప్రయోజనాల కొరకు మాత్రమే రాజీవ్‌ రంజన్‌ మిశ్రా కమిషన్‌ వేశారని, మాల సామాజిక వర్గాన్ని అణిచి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్ని స్తుందని, ఏదో విధంగా తప్పుడు లెక్కలతో మాదిగలకు ఎక్కువ ప్రయో జనాలు కల్పించే ప్రయత్నాల ను అడ్డుకొని తీరుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజీవ్‌ రంజన్‌ మిశ్రా కమిషన్‌ నియా మక నోటిఫికేషన్‌ పరిశీలిస్తే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎంపిరికల్‌ డేటా, క్రిమిలేయర్లను అమలు చేసే విధంగా ఈ కమిషన్‌ ఉందని, ఇది రాజ్యాంగ వ్యతి రేక కమిషన్‌ అని, మాలను ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మాల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు రాష్ట్రం లోని మాలలు సంసిద్ధులు కావాలని మాల మహానాడు ఆయన పిలుపు నిచ్చారు. పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్‌, కార్యదర్శి రాయన చిన్న, వినుకొండ నియోజక వర్గం ఉపాధ్యక్షులు కొమ్మతోటి సుధాకర్‌, గౌరవాధ్యక్షులు పమిడిపల్లి ఇశ్రా యేలు, గౌరవ సలహాదారులు కొమ్మ తోటి కృపయ్య, ఈపూరు మండల అధ్యక్షులు పెనుమాల వెంకట్రావు, శావల్యపురం మండ లం మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, బిల్లా ఇశ్రా యేలు, అంబడపూడి శ్రీను, రాయన రాజా పాల్గొన్నారు.

రామ్మూర్తినాయుడు మృతి బాధాకరం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కారంపూడి: చంద్రగిరి శాసనసభ్యులు ముఖ్యమంత్రి సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతి అత్యంత బాధాకరమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడికి వచ్చిన ఆయన ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన రామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రామ్మూర్తి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో పంగు లూరి అంజయ్య, పంగు లూరి పుల్లయ్య, మునుగోటి సత్యం, దోర్నాల బ్రహ్మారెడ్డి, తోట నరసింహారావు, పలిశెట్టి రాఘవ పాల్గొన్నారు.

'ది గుంటూరు పట్టణ విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం' ఏర్పాటు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు పూలకొట్లు సెంటర్‌ నందు ఉన్న విశ్వకర్మ భవనంలో 'ది గుంటూరు పట్టణ విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం' విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘ పెద్దల సంఘాల సంఘాన వీరభద్రాచారి, కస్తూరి కృష్ణ, ఆంధ్రప్రదేశ్‌ స్వర్ణ కార సంఘం కార్యదర్శి తిరువళ్లూరి వెంకట రమణ, కందిపప్పు మల్లికార్జునరావు, వేముల నాగ బాబు, చింతాడ విద్యా సాగర్‌ సమక్షంలో ఆదివారం ఉదయం ఏర్పాటైంది. స్వర్ణకార సంఘం వారు మాట్లాడుతూ సంఘంలో నియమింపబడిన వారి ప్రమాణ స్వీకారం అతి త్వరలో జరుగుతుందని పేర్కొన్నారు. స్వర్ణకార సంఘం అధ్యక్షులు తాటికొండ రవి కుమార్‌, ప్రధాన కార్యదర్శి లావేటి సాయి, కోశాధికారి వేముల సూరిబాబు, బలుసు పాటి మల్లి, వాడపల్లి శ్రీను, వేముల సాయి, ఎన్‌ఆర్‌ బాలు, మంచి నవీన్‌, చేబ్రోలు పవన్‌, దుద్దుపూడి కార్తీక్‌ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులు మోసాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర-తెనాలి : వ్యాపారులు తూనికలు, కొలతల్లో మోసా లకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తూని కలు కొలతల ఇన్‌స్పెక్టర్‌ బి.శేషసాయి హెచ్చరించారు. డిప్యూటి కంట్రోలర్‌ టీఫాలేమ్‌ రాజు ఆదేశాల మేరకు ఆదివారం పట్టణం లోని పలు ప్రాంతాలలో వ్యాపారుల దగ్గర నుండి తూనికలు కొలతల వివరాలను సేకరించారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో చికెన్‌, మటన్‌, కూరగాయల దుకాణాలను విస్తృతంగా తనిఖీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న పదిమంది వ్యాపారుల పై జరిమానా విధిం చారు. లైసెన్సు లేని ఇద్దరు వ్యాపారులపై కేసు నమోదు చేశారు. కాటాలలో కొలతలతో ప్రజలను మోసగించడం నేరమే కాకుండా మహాపాపమని ఆయన అన్నారు. టెక్నికల్‌ అసిస్టెంట్‌ ఎస్‌.రవికిషోర్‌ తదితరులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు.

చిల్లపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన దయాకర్‌ మిత్రబృందం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్‌ మెడికల్‌ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ చిల్లపల్లి శ్రీనివాసరావును తన మిత్ర బృందంతో నేషనల్‌ హ్యూమన్‌ రైట్స్‌ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్‌ జర్నలిస్ట్‌, ప్రెస్‌ క్లబ్‌ మాజీ ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్‌ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని దయాకర్‌ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌, మధు, లక్ష్మీ, ఏడుకొండలు, శివ, అభి, కళ్యాణ్‌, రాజకుమార్‌, ప్రదీప్‌, దినేష్‌, సింధు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

విశాలాంధ్ర-మంగళగిరి : తాడేపల్లి పట్టణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ సమావేశం ఆదివారం మంగళగిరిలోని బైపాస్‌ రోడ్‌లో గల నియోజకవర్గ వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల్‌ స్వామి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి, తాడేపల్లి మాజీ మండల గౌరవ అధ్యక్షులు పాటి బండ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి దొంతి రెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు నుంచి తాడేపల్లిలో కాంగ్రెస్‌ పార్టీ జెండా, వైఎస్సార్‌ పార్టీ జెండా తప్ప మరో జెండా ఎగరలేదని అలాంటి తాడేపల్లి లో నేడు మరో జెండా ఎగరడం కారణం కార్యకర్తలు, నాయకులకు సమన్వయం లేకపోవడం వల్ల ఇలా జరిగిందని ఎవరు అధైర్యపడవద్దని అందర్నీ కూడగట్టుకుని ముందుకు వెళ్దామని అన్నారు. తాడేపల్లిలో మళ్లీ పాత రోజులు రావాలని మనం చాలా కష్టాలను ఎదుర్కొంటున్నామన్నారు. సూపర్‌ సిక్స్‌ పథకాలు రాకపోవడంతో అందరూ నిరుత్సాహంలో ఉన్నారని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలను వ్యక్తిగతంగా ఇబ్బందిపెడుతున్నారని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసే ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమే అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు గొడవలకు దిగితే కఠిన చర్యలు



విశాలాంధ్ర-మంగళగిరి : రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు పాల్పడకూడదనిమంగళగిరి రూరల్‌ ఎస్సై సీహెచ్‌ వెంకట్‌ హెచ్చరించారు. ఆదివారం మంగళగిరి గ్రామీణ పోలీస్‌ స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఎలాంటి గొడవలకు, భూదందాలకు, ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం, దౌర్జన్యాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, గ్రామీణ ప్రాంతాలలో విద్వేషాలు సృష్టించకుండా ఉండాలని, హెచ్చరించారు.

పేద ప్రజల ఇళ్ల స్థలాలకై పోరాడుతాం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అహర్నిశలు పోరా టం చేస్తుందని సీపీఐ చిలకలూరిపేట ఏరియా ఇంచార్జ్ కార్యదర్శి తాళ్లూరు బాబురావు తెలిపారు. జాగుపాలెంలో ప్రజల నుంచి అర్జీలను సేకరించిన ఆయన మాట్లాడుతూ సీపీఐ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం రేపు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పేద ప్రజల నుంచి అర్జీలు సేకరించి తహసిల్దార్ కార్యాలయంలో అందజేయడం జరుగుతుందని గత ప్రభుత్వం ఇచ్చినటువంటి ఇంటి స్థలం జీవించడానికి ఏమాత్రం సౌకర్యవంతంగా ఉండదని గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పలనాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు అండగా ఉంటాం

- త్వరలో స్ట్రీట్ వెండింగ్ జోన్లు
- కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో వాస్తవంగా వీధి వ్యాపారం చేసుకునే వారికి అండగా ఉంటామని, వారికి త్వరలోనే స్ట్రీట్ వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక అమరావతి రోడ్ లో పలు ప్రాంతాల్లో వీధి వ్యాపారులను అనుగుణంగా స్ట్రీట్ వెండింగ్ జోన్ల ఏర్పాటుకు పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి ఆదివారం కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారాల పేరుతో రోడ్లు, డ్రెన్లు ఆక్రమణ చేస్తూ ప్రజలకు అసౌకర్యం కల్గించడానికి వీలు లేదన్నారు. అమరావతి రోడ్ లో వెండింగ్ జోన్ల ఏర్పాటుకు గుర్తించిన ప్రాంతాలను పట్టణ ప్రణాళిక అధికారులు సర్వే చేసి, ఆయా ప్రాంతాల్లో ఎన్ని బండ్లు ఏర్పాటు చేయవచ్చు, పార్కింగ్‌లను పరిశీలించి సోమవారానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అమరావతి రోడ్‌లోని మేజర్ అవుట్ ఫాల్ డ్రెన్‌పై ప్రతి ఐదు అడుగులకు ఒక మ్యాన్ హోల్ ఏర్పాటు చేయాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్ ఎన్.బాలాజీ, ఈఈ కోటేశ్వరరావు, ఏసీపీ రెహ్మాన్, డీఈఈ రమేష్ బాబు, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్, ఎస్ఎస్ సోమశేఖర్, ఏఈ చైతన్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, వెండింగ్ అసోసియేషన్ నాయకులు నరసింహారావు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

సత్యన్నారాయణ వ్రతాన్ని ప్రారంభించిన దేగల ప్రభాకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కార్తీక మాసం పురస్కరించుకుని గోరంట్లలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో సుమారు 2 వేల మంది దంపతులు, అన్న వరం స్వామి దేవాలయం నుంచి వచ్చిన అర్చకులతో నిర్వహి ంచిన సత్య నారాయణ వ్రతం కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఐడీసీఎల్) చైర్మన్ దేగల ప్రభాకర్ ఆదివారం ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపీ ఐడీసీఎల్ చైర్మన్ దేగల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కోసం నూతన పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆంజనేయులు, యర్రంశెట్టి వేణుగోపాల్, రామచంద్ర (బ్రదర్స్), సుబ్బారావు, యర్రగోపు నాగేశ్వరరావు, రాగం సదా శివరావు, మేకల బాబురావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఫుట్ పాత్ వెండర్లకు న్యాయం చేసిన పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా వాహన రాకపోకలకు అడ్డుగా ఉన్న ఫుట్ పాత్ వ్యాపారాలను, తోపుడు బండ్లను గత కొద్దిరోజులుగా గుంటూరు కార్పొరేషన్ అధికారులు తొలగిస్తున్నారు. అందులో భాగంగా అమరావతి రోడ్డులో బడ్డీ కొట్లు, ఫుట్ పాత్ వ్యాపారాలను నిర్వహించుకుంటున్న పలువురు దివ్యాంగుల వ్యాపారాలను కూడా అధికారులు తొలగించాల్సి వచ్చింది. అయితే తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తూ సదరు దివ్యాంగులు ఈ నెల 10న గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ని స్థానిక ఎంపీ కార్యాలయంలో కలిశారు. వ్యాపారాలు తొలగించడం వలన తామందరం రోడ్డున పడ్డామంటూ పెమ్మసానికి వినతులు సమర్పించారు. తక్షణమే స్పందించిన కేంద్ర సహాయ మంత్రి, కమిషనర్ పులి శ్రీనివాసులుకి దివ్యాంగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, తొలగించిన వ్యాపారాలను తిరిగి ఏర్పాటు చేయించాలని ఆదేశిం చారు. అనంతరం కమిషనర్‌ను సదరు దివ్యాంగులు కార్పొరేషన్ కార్యాలయంలో సంప్రదించగా వారి సమస్యలను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత తిరిగి ఆ వ్యాపారాలకు లైసెన్సులు ఏర్పాటు చేయిస్తూ, అమరావతి రోడ్డు లోని దివ్యాంగులకు తిరిగి వ్యాపారాలు నిర్వహించుకునేలా కమిషనర్ అవకాశం కల్పించారు. కాగా ఆదివారం ఉదయం సదరు దివ్యాంగులు అమరావతి రోడ్డులో ఆయనే దగ్గరుండి వ్యాపారాలను ఏర్పాటు చేయించారు. దీనిపై దివ్యాంగులు స్పందిస్తూ పెమ్మసాని స్పందించడం వల్లనే తమ సమస్య త్వరితగతిన పరిష్కారమైందని ఆనందం వ్యక్తం చేశారు.

తాడేపల్లి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలోని మామిడితోటలో ఆదివారం తాడేపల్లి మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పలగాని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వనసమారాధన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడారు. వన సమారాధన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌడ జాతి అంటే కల్లు గీతకు వెనుకబడిన వర్గంగా కాకుండా రాష్ట్రంలో అభివృద్ధిని కాంక్షించే పెద్ద కులమని, గతంలో సర్దార్ పాపారాయుడు యొక్క పౌరుషం..సర్దార్ గౌతు లచ్చన్న ధైర్యంతో గౌడ కులం చాలా ముందుకొచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో గౌడ జాతి ముందుకు వెళ్లే విధంగా కృషి చేస్తామని, రాష్ట్ర అభివృద్ధిలో గౌడ జాతి కీలకంగా పాలుపంచుకుంటుందని పేర్కొన్నారు. ప్రముఖ సినీ నటుడు, తల్వార్ సుమన్ మాట్లాడుతూ ఆత్మీయత, ఐక్యతకు ప్రతీక వన సమారాధన అని కొనియాడారు. భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ గౌడ జాతి కులం యొక్క నాయకత్వం పెరిగిందని, రాజకీయంగా అవకాశాలు ఎక్కువగా పెరిగినట్లు తెలిపారు. గౌడ జాతి కులంలో చాలా మంది మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు కాగలిగారని, గౌడ కులం మద్దతుతో రాజకీయంలో గుర్తింపు వచ్చిందన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అందరూ ఏకతాటిపై ఉండి కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాడేపల్లి మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో తాడేపల్లి మండల గౌడ సంఘం ఎనిమిదవ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ ఈవి నారాయణ, తాడేపల్లి మండల గౌడ సంఘ నాయకులు లచ్చి తులసిదాస్, కంచర్ల కాశయ్య, పలగాని నాగబాబు, ఐఎఫ్ఎస్ అధికారి శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ధూళిపాళ్లకు సముచిత స్థానం ఇవ్వాలి

విశాలాంధ్ర-పొన్నూరు : ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్‌కు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిం చాలని పొన్నూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకరరావు డిమాండ్ చేశారు. ఆదివారం పొన్నూరు టీడీపీ కార్యాలయంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు మీడి యాతో మాట్లాడారు. మంత్రి పదవుల్లో కాని, నామినేటెడ్ పదవుల్లో కానీ ధూళిపాళ్లకు సముచిత స్థానం కల్పించక పోవడంపై వారు టీడీపీ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

నారా రామ్మూర్తి నాయుడుకు నివాళి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి పట్టణంలోని కన్నా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తమ్ముడు, చంద్రగిరి మాజీ శాసన సభ్యులు నారా రామ్మూర్తి నాయుడికి ఆదివారం శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ శ్రద్ధాంజలి ఘటించారు. రామ్మూర్తి నాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. వివిధ హోదాల్లో ఉన్న జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనసమారాధనలతో భక్తసంద్రమైన కోటప్పకొండ

- ఘనంగా మహారాణ ప్రతాప్ సింగ్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-నరసరావుపేట : కార్తీక మాసం ఆదివారం సందర్భంగా త్రికోటేశ్వర స్వామి దేవస్థానం భక్త సంద్రమైంది. వివిధ సామాజిక వర్గాల వారు కొండ దిగువున వన సమారాధన, భోజన కార్యక్రమాలను కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాణ ప్రతాప్ సింగ్ అన్నదాన సమాజ్ ప్రాంగణంలో కార్తీకమాస 4వ వార్షికో త్సవ వనసమారాధ, మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ ఆవిష్క రణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథి లుగా అఖిల భారత క్షత్రియ మహాసభ నేషనల్ ప్రెసిడెంట్ రాజా మహవీర్ సింగ్, మహారాణా ప్రతాప్ సింగ్ స్మారక్ అభియాన్ నేషనల్ ప్రెసిడెంట్ చంద్రవీర్ సింగ్ నామాన, నరసరావు పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పాల్గొన్నారు.

కార్తీక వన సమాధాన

విశాలాంధ్ర - వినుకొండ : శ్రీ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమాధాన కార్యక్రమానికి జరిగిన కార్య క్రమానికి అనేక మంది పెద్దలు, రెడ్డి సోదరి సోదరీ మణులందరూ ఉన్నారు. కార్యక్రమంలో నరసరావు పేట మాజీ శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కోటప్పకొండ రెడ్ల సంఘం ప్రెసిడెంట్ వీరారెడ్డి, సెక్రటరీ పోలి మేర వెంకరెడ్డి, ట్రెజరర్ మాగులూరు సుబ్బారెడ్డి, నరసరావుపేట నుండి అనేక మంది పెద్దలు హాజరయ్యారు. అదేవిధంగా వారు గేటు శంకుస్థాపనతో పాటు ట్రస్టుకు సంబంధించిన స్కాలర్ షిప్ రూ.2.50లక్షలు అందజేశారు. స్కాలర్‌షిప్ పంపిణీ కార్యక్రమంలో దాదాపు రూ.13 లక్షలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు సెక్రటరీ పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రెజరర్ రామిరెడ్డి, తుపాకుల కొండల రెడ్డి, కొనతం ఎరుకల రెడ్డి,పలువరు పాల్గొన్నారు.

చేనేత విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలో గల మార్కండేయ ఎడ్యుకేషనల్ సొసైటీ 41వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మంగళగిరి పట్టణంలో గల మార్కండేయ కళ్యాణ మండపంలో చేనేత పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యదర్శి పి.రాజశేఖర్ సొసైటీ నివేదిక పెట్టి ప్రసంగించారు. ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు చదివే విద్యార్థులకు ఆర్థికంగా ఇబ్బందులుపడుతున్న వారిని సొసైటీ గుర్తించి వారికి పూర్తి ఫీజు చెల్లించి చదివించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం 572 మంది విద్యార్థులకు రూ.18,22,250లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సొసైటీ ఉపాధ్యక్షులు గంజి రవీంద్రనాథ్, సహాయ కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు, ఏపీ ఎంఎస్ ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర పద్మశాలియ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య,మాజీ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, సొసైటీ గౌరవాధ్యక్షులు జె.బాబు శివప్రసాద్, ఎం.విజయ మోహన్ రావు, వి.కన్నబాబు, పి.అజయ్ కుమార్, దామర్ల కుబేర స్వామి తదితరులు పాల్గొన్నారు.

సభ్యులు సూచించిన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాల మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఇన్‌చార్జ్ ఎంపీపీ షేక్ జబీన్ అధ్యక్షత వహించారు. సమావే శంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పని తీరు, పథకాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, మంజూరైన నిధులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులపై సమావేశంలో తెలియజేశారు. ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకు వచ్చారు. సభ్యులు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, ఏపీఎం సురేష్, ఏపీఓ మధుబాల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు భవాని, వాణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాల బాలికలకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర-రెంటచింతల: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన చింతల లోని శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నాలుగోరోజు ఆదివారం బాల బాలికలకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఉదయం జూనియర్స్‌కు ప్రకృతి దృశ్యాలపై, సాయంత్రం సీనియర్స్ కు సేవ్ గర్ల్స్ మీద చిత్రలేఖనం పోటీలను నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి ఆర్ రాజ్ కిషోర్ తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనా త్మకతను వెలికి తీసేందుకు పోటీలు ఎంతో ఉపయోగపడతాయని గ్రంథాలయాధికారి తెలిపారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు

కరెంట్ మెడికల్ అప్డేట్-1 సీఎంఈలో సెంటినీ సిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ మొవ్వ పద్మ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు సెంటినీ సిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ మొవ్వ పద్మ తెలిపారు. సెంటినీ సిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో, కరెంట్ మెడికల్ అప్డేట్-1 సీఎంఈ నిర్వహించారు. ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ నవీన్ తోట నేతృత్వంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళీ పార్క్ నందు ఆదివారం జరిగిన ఈ సదస్సులో డాక్టర్ మొవ్వ పద్మ మాట్లాడుతూ, ఈ ప్రాంత ప్రజలకు ప్రపంచ స్థాయి వైద్య చికిత్సలను చేరువ చేసేందుకు ఈ సీఎంఈ దోహదపడుతుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో.. న్యూరాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాలతో పాటు.. పార్కిన్సన్స్ వ్యాధికి సంబంధించిన అత్యాధునిక వైద్య చికిత్సల గురించి కరెంట్ మెడికల్ అప్డేట్-1 సీఎంఈలో సమగ్రంగా చర్చ జరిపారు. 470 మంది వైద్యులు పాల్గొన్న ఈ సదస్సులో వివిధ అంశాలపై సంబంధిత విభాగాల నిపుణులు ప్రసంగించారు. ఆధునిక చికిత్సా పద్ధతులు, చికిత్సల్లో ఎదురయ్యే సవాళ్ల గురించి నిపుణులు తమ ప్రసంగాల్లో వివరించారు. సీఎంఈ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ తోట నవీన్ మాట్లాడుతూ.. ఆధునిక చికిత్సా విధానాలు, నవీన ఆవిష్కరణల గురించి అధ్యయనం చేసి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఈ సీఎంఈ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చాయని, పలు నూతన డాక్టర్ పద్మ తెలిపారు. నగరంలోని సెంటినీ సిటీ హాస్పిటల్స్ నందు అత్యాధునిక పార్కిన్సన్స్ వ్యాధి చికిత్సా విభాగం అందుబాటులో ఉందని అన్నారు. రాష్ట్రంలోనే ఈ మొట్టమొదటి ప్రత్యేక చికిత్సా విభాగం ద్వారా పార్కిన్సన్స్ వ్యాధికి ఆధునిక చికిత్సలను అందిస్తున్నామని చెప్పారు. న్యూరాలజీ, కార్డియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాల్లో ఆధునిక చికిత్సలతో పాటు.. పార్కిన్సన్స్ వ్యాధికి అత్యాధునిక శస్త్రచికిత్సా పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని వివరించారు. నవీన ఆవిష్కరణలను అందిపుచ్చుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని డాక్టర్ నవీన్ తోట వెల్లడించారు. ఈ సీఎంఈలో సెంటినీ సిటీ హాస్పిటల్ చైర్మన్ మొవ్వ ఆనంద్, డైరెక్టర్ మొవ్వ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

దయా స్వరూపిణి కనకదుర్గ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సృష్టిలో జగన్మాతను మించిన శక్తి రూపం మరొకటి లేదని, ఆ తల్లిని మించిన దయా స్వరూపిణి మరొకరు లేరని ప్రముఖ ప్రవచన కర్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి, ఎస్ కే పి వి వి హిందూ హై స్కూల్స్ కమిటీ సంయుక్త నిర్వహణలో కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో జరుగుతున్న శ్రీ కనకదుర్గానందలహరి ప్రవచన కార్యక్రమాలు ఆదివారం సుసంపన్నంగా ముగిశాయి. గరికిపాటి మాట్లాడుతూ సృష్టిలో సమస్త ప్రాణులను జగన్మాత తల్లిరూపంలో కాపాడుతోందని, పరమ భాగవతాదులకు ఇబ్బందులు కలిగినప్పుడు ఆమె అనేక రూపాల్లో వచ్చి రక్షించిందన్నారు. మంత్ర శక్తి పూర్తిగా వైజ్ఞానిక మైనదని చెబుతూ, మంత్ర తంత్ర యంత్రాలలో ఉన్న రహస్యాలను వివరించారు. విశాలాక్షి, కామాక్షి, కనకదుర్గ ఇలా ఎన్ని పేర్లుతో అవతారాలు దాల్చినా అవన్నీ లోక రక్షణ కోసమే అంటూ అనేక ఉదాహరణలతో వివరించారు. పురుషుడు ఎంత గొప్పవాడైనా భార్య లేనిదే పుణ్యం సంపాదించుకోలేడని, దాంపత్య జీవితంలో భార్యాభర్తలు శరీరాలు వేరే కానీ మనసులు ఒక్కటై ఉంటాయని చెప్పారు. తల్లి బిడ్డ నుంచి ఏమీ ఆశించకుండా ఎలా ప్రేమను పంచుతుందో శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు కూడా భక్తులైన తన పిల్లలను ప్రేమిస్తుందని, అమ్మవారు మాతృమూర్తికి సమానమని చెప్పారు. జగన్మాతను ఆరాధించిన ఆదిశంకరాచార్యులు, భక్తపోతన, కాళిదాసు వంటి వారు రాసిన పద్యాలను వాటి అర్థాలను వివరించారు.

కృష్ణా వర్సిటీ వెయిట్, పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ కేబీఎన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఎస్.ఆర్.ఆర్ అండ్ సివీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీల్లో కేబీఎన్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని కేబీఎన్ కళాశాల డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. అదేవిధంగా మహిళా జట్టు వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌లోనూ ఛాంపియన్స్‌గా నిలిచారన్నారు. బెస్ట్ ఫిజిక్‌లో పురుషుల జట్టు అన్ని విభాగాల్లో మెడల్స్ సాధించి మిగతా జట్ల కన్నా ముందంజలో ఉన్నారని, అలాగే ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కళాశాలకు వచ్చినట్లు తెలిపారు. కళాశాల విద్యార్థి పి.భరత్‌కుమార్ పవర్ లిఫ్టింగ్‌లో కృష్ణ యూనివర్సిటీ స్ట్రాంగ్ మెన్‌గా వరుసగా నాలుగోసారి ఈ టైటిల్‌ని సాధించినట్లు ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు.

విద్యార్థులు సాధించిన మెడల్ ఇవే..

రక్షిత 87 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్‌లోను గోల్డ్ మెడల్ సాధించింది. టి.అరుణ నాగ దుర్గ 81 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్. బి.సత్య 50 కేజీల వెయిట్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్, పవర్ లిఫ్టింగ్‌లో సిల్వర్ మెడల్. వి.సుప్రియ 57 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్. బి.లోకేశ్వరి 57 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ బ్రాంచ్ మెడల్ పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్. ఎం.నందిని 57 కేజీల విభాగంలో వెయిట్ లిఫ్టింగ్ గోల్డ్ మెడల్, పవర్ లిఫ్టింగ్ సిల్వర్ మెడల్. పురుషుల పవర్ లిఫ్టింగ్ విభాగంలో పి.భరత్ కుమార్ 66 కేజీల విభాగంలో తనదైన రికార్డులో 635 కేజీలు రికార్డుతో గోల్డ్ మెడల్ సాధించాడు. త్వరలో జరగబోయే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీలు గుల్బర్గా విశ్వవిద్యాలయం కర్ణాటకలో జరిగే పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా మహిళల విభాగంలో వి.రక్షిత వెయిట్ లిఫ్టింగ్ పోటీలు త్వరలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీకి ఎంపిక కావటం గమనార్హం అన్నారు. పురుషుల విభాగంలో బెస్ట్ ఫిజిక్ పోటీలో ఆర్.యశ్వంత్ 70 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్. ఎం.శ్రీనివాస్ 70 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్. కె.హరికృష్ణ 65 కేజీల విభాగంలో సిల్వర్ మెడల్. పి.కిరణ్ కుమార్ 75 కేజీల విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల్ని తీర్చిదిద్దిన కళాశాల క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావుని కళాశాల యాజమాన్యం, సభ్యులు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, డాక్టర్ కె.రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

శ్రావణ సేవలు అభినందనీయం

-భవానీపురం ఎస్సై సుమన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో కేవలం రూ.20 ఫీజు తో వైద్య సేవలు అందిస్తున్న ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రావణకుమార్ సేవలు అభినందనీయమని భవానీపురం పోలీసు స్టేషన్ ఎస్ఐ సుమన్ అన్నారు. జాతీయ ఫార్మసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా వైద్యశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎస్ ఐ సుమన్ ఆదివారం ఉదయం ప్రారంభించారు. కబేళా సెంటర్ సమీపంలో ఆర్ ఆర్ నగర్ లో సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పక్కన ప్రజా వైద్యశాల్లో ఉచిత మెగా వైద్య పరీక్షలు శిబిరంలో వైద్య నిపుణులైన ప్రముఖ కార్డియాలజిస్టులు వైద్యులు సాయి ప్రకాష్ , డాక్టర్ సిరిల్ ఫిలిప్స్ గుండెకు సంబంధించిన వైద్య సేవలు అందించారు. జనరల్ మెడిసన్ వైద్యులు ఎమ్ ఆర్ ఎస్ హరి హరన్, సుజాత జనరల్ వైద్య పరీక్షలు చేశారు. రావెళ్ల రాజ్ కుమార్ నేత్ర వైద్య సేవలు అందించారు.ఈ శిబిరంలో మొత్తం 350 మంది రోగులకు ఉచిత వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్తహీనత, షుగర్, బీపీ పరీక్షలు, గుండెకు సంబంధించిన పరీక్షలు ఈ సి జి,2డి ఎకో, పరీక్షలు.అలాగే కంటి పరీక్షలు ,అన్ని రకముల జనరల్ సమస్యల రోగులకు ఈ సేవలు అందించారు. కాగా ఈ వైద్య శిబిరంలో ఉచిత సేవలు అందించిన వైద్యులకు,ఈ ప్రజా వైద్యశాల సేవలు ఉపయోగించుకున్న ప్రజలకు ప్రజా వైద్యశాల ఎమ్ డి డాక్టర్ వాండ్రాసి శ్రవణ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మణిపాల్ సిగ్నా నుంచి సర్వః సంపూర్ణ ఆరోగ్య బీమా పథకం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీల్లో ఒకటైన మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ తన కొత్త ఆరోగ్య బీమా పథకం సర్వః ను విధుల చేసినట్లు ప్రకటించింది. పూర్తి ఆరోగ్య బీమా పరిష్కారాన్ని అందించేలా ఇది రూపొందించబడిన ఈ పథకం.. విస్తృత కస్టమర్ విభాగాలకు సరసమైన, సమగ్రమైన ఆరోగ్య కవరేజీని అందిస్తుంది. భారత్ లో బీమా పాలసీ తీసుకొని లేదంటే సరి అయిన కవరేజ్ లేని వ్యక్తులపై ఈ పథకం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ప్రసూన్ సిక్దర్ ఈ సందర్భంగా తెలియజేశారు.

ఉత్సాహభరితంగా విజయవాడ మారథాన్

- 21కె., 10కె, 5కె రన్ లో పాల్గొన్న యువత.. -1800 మంది

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : విజయవాడ రన్నర్ అధ్వర్యంలో ఆదివారం నగరంలో జరిగిన విజయవాడ మారథాన్ ఉత్సాహభరితంగా జరిగింది. మారథాన్ లో భాగంగా ఉదయం 5గంటలకే నగరంలోని యువత, పెద్ద వారు అందరూ మారథాన్ లో పాల్గొనేందుకు జింఖానా గ్రౌండ్స్ కు చేరుకున్నారు. ఉదయం 5గంటలకు మారథాన్ కు జి . ఎస్.టి అండ్ కస్టమ్స్ కమిషనర్ ఎస్ . నరసింహా రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో ప్రతి సమాత్సరం మారథాన్ నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంతో పాటు , నడక అలవాటు చేయాలనే ఉద్దేశంతో ఈ మారథాన్ నిర్వహించారని. అన్నారు. ప్రతి ఒక్కరూ ఉదయాన్నే నడక, వాకింగ్ చేయడం వలన ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా మారథాన్ లో పల్గొన్నవారికి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ వై . ఆర్ . ఇ . ఫణి కుమార్ మాట్లాడుతూ విజయవాడ మారథాన్ లో ప్రతి ఏటా పాల్గొనేవారు సంఖ్య పెరుగుతుందని అన్నారు. నగర వాసులకు నడక, ఆరోగ్యం పై అవగాహన కోసం ఈ మారథాన్ గత ఎనిమిది సార్లు నిర్వహించారన్నారు. ఇపుడు నిర్వహించిన ఈ. మారథాన్ లో నగరవాసులు అన్నీ వర్గాల వారు పాల్గొన్నారని అన్నారు. మారథాన్ ఆర్గనైజర్ మని దీపక్ మాట్లాడుతూ 1800 మంది పాల్గొన్నారని అన్నారు. విజయవాడ మారథాన్ కు ప్రత్యేకత ఉందన్నారు. ఈ మారథాన్ లో కలశాల యువత, విద్యార్థులు, నగర వాసులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారని అన్నారు. 21 కిలో మీటర్ల నడక, 10కె, 5కె నడక పోటీలు గత ఏడాది కన్న పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని అన్నారు. మూడు కేటగిరీలలో విజేతలకు రు .75 వెలు నగదు బహుమతులు అందజేసినట్లు తెలిపారు. వరుసగా తొమ్మిదవ సారి నిర్వహించిన ఈ మారథాన్ కు శ్రీరామ్ ఫైనాన్స్ సహకరిస్తుందని అన్నారు. మారథాన్ లో పాల్గొన్న వారికి లత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వైద్య సేవలను అందించిందని అన్నారు. మారథాన్ లో పాల్గొన్న వారందరికీ డిజిటల్ సర్టిఫికెట్ అందిస్తామని అన్నారు. ఇది అన్ని మారథాన్ లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మారథాన్ నిర్వహణలో నాగేశ్వర రావు, పార్థ పలువురు సహకరించారని. మారథాన్ విజయవంతంగా జరగడానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.